




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 16 నవంబర్ 2025


# పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం .....

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

-నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

-ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. గోల్లపాడు ఛానల్, లకారం చెరువు, డంపు యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేసుకుని బాగు చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని, రోడ్ల విస్తరణతో



అభివృద్ధి వేగంగా జరుగుతుందని, వ్యాపారాలు బాగుపడతాయని అన్నారు. లకారం చెరువు బాగు చేస్తే ఖమ్మం నగర ప్రజలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా గడిపేందుకు ఒక వేదిక దొరికిందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్లాస్టిక్, చెత్త మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది, మన పిల్లలకే డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయని, మన సంపాదన మొత్తం

2లో

జీవనశైలిలో స్వల్ప మార్పులతో

# మధుమేహం నియంత్రణ...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







2లో

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు

# యువత ముందుకు రావాలి..

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి




2లో

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

# కమ్మ వనసమారాధనకు భారీ ఏర్పాట్లు




2లో

రఘునాథపాలెం మండలం

6లో

## పచ్చని పంటలతో సస్యశ్యామలం అవ్వాలి.....



ఇందిరా మహిళా డెయిరీ లబ్దిదారుల

# ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

-. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

3లో




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్

# పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం .....





మొదటిపేజీ తరువాయి

ఆస్పత్రుల పాలు అవుతున్నదని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. మన పిల్లలను బాగా చదివించుకోవాలని, ఇక్కడ మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ధంసలాపురంకు మురుగునీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లకారం ట్యాంక్ బండ్ లో మంత్రి చేతుల మీదుగా చేప పిల్లలు విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మత్స్యకారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేస్తుందని అన్నారు. లకారం లో 82500 చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 3.5 కోట్ల చేప పిల్లలను నీటి వనరుల్లో 224 మత్స్యకార సహకార సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని తెలిపారు.

చెరువుల్లో విడుదల చేసే చేప పిల్లలకు సరైన సమయంలో ఫీడ్ అందే విధంగా చూడాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఖమ్మం నియోజక వర్గం పరిధిలో 17 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల విడుదల కార్యక్రమం ద్వారా మార్కెట్లో చేపల లభ్యత పెరుగుతుందని, ప్రజలకు మంచి ప్రోటీన్ ఫుడ్ అందుతుందని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ మత్స్యకార సహకార సంఘాలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. పి. శ్రీజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, స్థానిక కార్పొరేటర్ కృష్ణ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



మొదటిపేజీ తరువాయి

మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం - ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు. ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు. దైనందిన జీవితంలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.







కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసినఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా. గణేష్, డా. సీతారాం, డా. వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కమ్మ వనసమారాధనకు భారీ ఏర్పాట్లు

**ఖమ్మం, నవంబర్ 15:**

ఖమ్మంలో ఆదివారం జరగనున్న కార్తీక మాస కమ్మ వనసమారాధనకు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి కార్యక్రమం మరింత ఘనంగా, సమగ్రంగా నిర్వహించేందుకు కమ్మ మహాజన సంఘం ప్రత్యేక ప్రణాళికతో ముందుకొచ్చింది. వేదిక చుట్టుప్రక్కల 16 ఎకరాల్లో పూజా స్థలం, శివాలయం, సభావేదిక, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు, భోజనశాలలు, ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ, పిల్లలు%-%మహిళల కోసం ప్రత్యేక పోటీ ప్రాంగణాలు, కబడ్డీతో సహా పలు క్రీడల కోసం ప్రత్యేక మైదానాలు సిద్ధం చేశారు. వాహనాల రద్దీ దృష్ట్యా 45 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. వైరా రోడ్ నుంచి వచ్చే వాహనాలకు గొల్లగూడెం%-%కొత్తగూడెం రోడ్ ద్వారా ప్రత్యేక ఎంట్రీ మార్గం కల్పించారు. తోట ఎదురుగా కుడి వైపు పార్క్ చేసిన వాహనాలకు అశ్విని (ఆదిత్య) నర్సింగ్ స్కూల్ వెనుక నుంచి ఆర్టీసీ కాలనీ, మధురానగర్%-%1 మీదుగా గొల్లగూడెం రోడ్‌కు ఎగ్జిట్ మార్గం ఏర్పాటు చేశారు. తోట ఎడమవైపు పార్కింగ్ చేసిన వాహనాలు బృందావనం వెంచర్%-%ఎడ్ల వైపు నుంచి గొల్లగూడెం రోడ్‌కు వెళ్లేలా మార్గాలు ఏర్పాటు చేశారు. శ్రీటౌన్, వన్‌టౌన్ ప్రాంతాలనుంచి వచ్చే వాహనాలకు అల్లిపురం రోడ్, చిన్న తోట ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ కల్పించారు. ఈ వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అదనంగా, సినీ కళాకారుల సంగీత విభావరి, కబడ్డీతో సహా పలు క్రీడా పోటీలు కూడా నిర్వహించనున్నారు. సమాజంలో ఏకతా భావం, బంధుత్వం, పరస్పర అవగాహన పెంపొందించే వేదికగా కమ్మ వనసమారాధన రూపుదిద్దుకుంటోంది. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో సభ్యులు, యువత, మహిళలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకుల్ల నీరజ, వివిధ సంస్థల చైర్మన్లు, జిల్లా నాయకులు తదితరులు హాజరుకానున్నారు. కార్తీకమాస ఆధ్యాత్మికత, తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించేలా ఈ వనసమారాధన ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది.

# మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి..

మొదటిపేజీ తరువాయి







మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వందేమాతరం150 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యద్దపల్లి సంతోష్ మరియు గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు సంజయ్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ 1,156 విగ్రహాల ప్రదర్శన మరియు 156 చరకాల ప్రదర్శన నిర్వహించి , ఖమ్మం జిల్లా కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలను సత్కరించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..నేటి యువకులే రేపటి పౌరులు అని, భారతదేశానికి అతి శక్తివంతమైన యువశక్తి ఉందని అన్నారు . యువత సరైన మార్గంలో మహాత్మా గాంధీ సూచించిన విధంగా సత్యం న్యాయం ధర్మం పాటిస్తూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ రాష్ట్ర నేత తుమ్మల యుగంధర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి , మహిళా సభ్యురాలు శ్రీ లక్ష్మీ , గాంధీ సంస్థల చైర్మన్ దున్న రాజేందర్ రెడ్డి వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్ , ఆర్గనైజేషన్ సెక్రటరీ మెరుగు మధు , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ , పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్ , వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ , సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ , యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్ , స్టేట్ సెక్రటరీ మదన్మోహన్ , ప్రచారం కమిటీ చైర్మన్ మాజిద్ ఖాన్ , గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక , ఉపాధ్యక్షులు వెరమా రెడ్డి , సంతోష్ రెడ్డి , అడ్వైజర్ దయాకర్ రెడ్డి , అనిపర్తి శ్రీకాంత్ , రాజ్ కుమార్ , షేక్ ఖలీల్ , మోత్కూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరా మహిళా డెయిరీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

## –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మొదటిపేజీ తరువాయి

అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా డెయిరీ రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా డెయిరీ మెరుగ్గా నిర్వహించేందుకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్ లుగా ఎంబీఏ అభ్యర్థులను ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించేందుకు వీలుగా అడ్మిన్ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. భవిష్యత్తులో 5 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 10 వేల పశువులు పంపిణీ చేసే నేపథ్యంలో దానికి అనుగుణంగా పాల కొనుగోలు, విక్రయం వంటి పనులను పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన మేనేజ్మెంట్ సిద్ధం చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపిడిఓలు జాగ్రత్తలు పాటించాలని, మనం సబ్సిడీ క్రింద అందించే పశువుల యూనిట్లు, ఇతర పరికరాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకునేందుకు, దుర్వినియోగంకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఒత్తిడిలు పట్టించుకోవద్దని, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రస్తుతం పశువుల యూనిట్ల పంపిణీ ప్రతి మండల పరిధిలో 50 మంది లబ్ధిదారుల చొప్పున ముందుగా ఎంపిక చేయాలని, పాల వ్యాపారంలో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో అందించే వాహనాలు, సోలార్ షెడ్స్ పశువుల యూనిట్ లబ్దిదారుల సంఖ్య సమానంగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం సైతం క్లస్టర్ వారీగా నిర్వహించాలని అన్నారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కోసం పశువుల షెడ్డు నిర్మించేలా చూడాలని, పశువుల షెడ్డు మీద సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయాలని, దీనికి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అనుసంధానం చేయాలని, దీనిపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించిన డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పని సరిగా బీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు.పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసే లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించు కుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు.

మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, మధిర నియోజకవర్గం ఎంపీడీఓలు, ఏపీఎంలు, డీపీఎంలు, డెయిరీ ఏపీఓ., అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎలక్షన్‌లో NDA కూటమి విజయం సందర్బంగా హర్షం వ్యక్తం చేసిన బీజేపీ 1 వ పట్టణ అధ్యక్షులు

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



భారతీయ జనతాపార్టీ ఖమ్మం 1 వ పట్టణ అధ్యక్షులు గడీల నరేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టి బీహార్ అసెంబ్లీ ఎలక్షన్ నందు %చీణూ% కూటమి భాగస్వామ్యం లో విజయ దుందుభి మోగించింది, భారత ప్రధాని నరంద్ర మోదీ గారి సేవ సూపరిపాలన సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, ఔర్ సబ్ కా విశ్వాస్ అను నినాదం లొ భాగంగా కేంద్రం అమలుపరుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను మరియు ప్రపంచం పటం లోనే అగ్ర దేశాలకు సైతం సమానంగా పోటీ పడుతూ ఉన్న నేపథ్యంలో లొ దేశ ప్రజలందరూ బీజేపీ ని ఆదరిస్తున్నారు అని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం జరిగిన బీహార్ ఎలక్షన్ లొ అంచనాలకు మించి ఎగ్జిట్ పోల్స్ సైతం విస్తూపోయేవిధంగా 202 అసెంబ్లీ సీట్లను గెలుచుకుని డబల్ ఇంజిన్ సర్కార్ తొ ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టి కి ముచ్చేమటలు పట్టించి అధికార%శీ% ఛేజిక్కించుకుంది. ఎలక్షన్ సమయం నందు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టి చేసిన అమలుకు సాధ్యం కానీ హామీలను బీహార్ ప్రజలు తుంగలో తొక్కి సరైన గుణపాఠం చెప్పారు తెలియచేసారు. అంతే కాకా తెలంగాణా నందు జరిగిన బైఎలక్షన్ లొ స్వయంగా ముఖ్యమంత్రి కాంగ్రెస్ ని గెలిపించకపోతే మీకు సంక్షేమ పథకాలు రావు, అభవృద్ధి ఆగిపోద్ది గెలిపిస్తేనే మేము మీకు అన్ని ఇస్తాము అని మోసపూరిత మాయ మాటలతొ మరోసారి ప్రజలను నమ్మించి ధన ప్రవాహం తొ ఓట్లను దండుకోవటం జరిగింది. ఎటువంటి ప్రలోబాలకు తావు ఇవ్వకుండా కేవలం నరేంద్ర మోదీ గారి అభివృద్ధిని ప్రచారమే భాగంగా ముందుకెళ్లిన బీజేపీ పార్టి అభ్యర్థి కి నికార్ సైన వారు ఓట్లు వేసి ఆదరించిన వారందరికీ అభినందనలు తెలియచేసారు. అలాగే జూబ్లీహిల్స్ బైపోలొ లొ బీజేపీ పార్టి తరపున ప్రచారం లొ ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్న ప్రతీ ఒక్క నాయకునికి కార్యకర్త కు ప్రత్యేక ధన్యవాదములు తెలపటం జరిగింది.రాబోయే రోజుల్లో దేశం లోని అన్ని రాష్ట్రాలలో కాషాయ జెండా ఎగురవేస్తాం అని అలాగే ఎలక్షన్ ఏదైనా బీజేపీ పార్టి నుండి ప్రతీ ఒక్క కార్యకర్త ఒక సైనికుని లా పని చేసి పార్టి అభివృద్ధికి కృషి చేస్తామని నరేంద్ర మోదీ గారి నేత్రుత్వం లొ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు గారి సారద్యం లొ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు గారి అధ్యక్షతన కాషాయ జెండా కోసం అనునిత్యం ప్రజల సమస్యల పైన పోరాటం చేస్తామని తెలియచేసారు.

# విశ్రాంతి ఉద్యోగి అనంతరామయ్య మృతి

## –నివాళులు అర్పించిన నేతలు





కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ 15

మండల పరిధి చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగి దన్యాల అనంతరామయ్య (95) శనివారం సాయంత్రం స్వర్గస్తులయ్యారు 38 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయ వృత్తి నుండి విశ్రాంతి అయిన అనంతరామయ్య తమ సేవా కాలంలో అనేక మందిని విద్యాభివృద్ధి దిశగా నడిపించిన ఉపాధ్యాయుని గా నిలిచారు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధులు చెర్కూరు రాజేశ్వరరావు తోట్టకూర శేషగిరిరావు కట్టా అజయ్ కుమార్ వడ్ల మూడి కృష్ణమూర్తి విశ్రాంతి ఉద్యోగి కుమ్మరి రామారావు చలమల సత్యన్నారాయణ అమనా మంచు కృష్ణమోహన్, హెచ్.చం రమణ తదితరులు అనంతరామయ్య పార్ధివ దేహానికి నివాళు లు అర్పించారు

# యువజన కాంగ్రెస్ ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వారు నిర్వహించిన పోటీలలో సత్తా చాటిన త్రివేణి విద్యార్థులు

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్






"భారతదేశాన్ని జాగృతం చేసిన వందేమాతరం–జాతీయ ఐక్యత" అనే అంశం పైన యువజన కాంగ్రెస్ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ తెలంగాణ వారు నెహ్రూ జయంతి మరియు వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో పదోతరగతి చెందిన నిహారిక, హరిచందన, 9వ తరగతి చెందిన బేబీ శ్రీ, పూజ శ్రీ, మరియు ఎనిమిదో తరగతి చెందిన హరిచరణ్, స్పందన విజేతలకు నిర్వహకుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం (సూర్య బ్యూరో):

కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య మన వరాలు రిశ్విత అన్నప్రాశన వేడుక నగరం లోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరగగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిక్కిలినేని నరేందర్ కుటుంబానికి ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ



ఖమ్మం (సూర్య బ్యూరో):

కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి ప్రమీలారాణి శుక్రవారం మృతి చెందగా.. విషయం తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల – నరేంద్ర దంపతులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**

**-ఖమ్మం నగరంలోని మామిళ్ళగూడెం 49 డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రశాంతమైన ఖమ్మం కోసం ప్రజాప్రభుత్వ పనిచేస్తుందని, నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి , శనివారం స్థానిక 49 డివిజన్ మామిళ్ళగూడెం లో మున్సిపల్ సాధారణ నిధులు 247 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానికంగా ఉన్న వృద్దురాలిని మంత్రి అప్యాయంగా పలకరిస్తూ పింఛను వస్తుందా, సన్నబియం ఇస్తున్నారా అని ఆరా తీసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాభివృద్ధి లో నా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ, పది కాలాల పాటు నాణ్యత ఉండేలా భవిష్యత్ తరాలకు ఉపయోగ పడేలా అభివృద్ధి ఉంటుందని అన్నారు. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రజా భాగస్వామ్యం తోనే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి అని అన్నారు.ప్రజల అంగీకారంతోనే నగరంలో రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరిస్తే, నష్టపోయే ప్రజలకు మంచి పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పోటేటర్ దుద్దూకురి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



# తాటిపూడి లో శ్రీ రామ అవదూత శ్రీ రాజరాజేశ్వరి మాతల 34వ వార్షిక మహోత్సవ కార్యక్రమం








**వైరా సూర్య ఆర్సి :-**
ఖమ్మం జిల్లా వైరా మండలం తాటిపూడి గ్రామంలోని వేంచేసియున్న శ్రీరామ అవధూత శ్రీ రాజరాజేశ్వరి మాతల మందిరంలో 34వ వార్షిక మహా సప్తహ కార్యక్రమాలు మందిర నిర్వాహకులు గుండోజి గోపయ్య ( శ్రీ రాజేశ్వరనంద స్వామి ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్తీక్ బహుళ ఏకాదశి సందర్భంగా పత్యంగిరిదేవి హెూమం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు కార్తీక పౌర్ణమి ప్రారంభం నుండి ప్రతిరోజు దేవతామూర్తులైన శ్రీ లక్ష్మీ గణపతి హెూమం రుద్ర హెూమం మహాలక్ష్మి అమ్మవారి హెూమం మూలమంత్ర హెూమం ఆదిత్యాది నవగ్రహ హెూమాలు హనుమాన్ చాలీసా పారాయణం హరే రామ సంకీర్తన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు గుండోజీ గోపయ్య రాజేశ్వరనంద స్వామి మాట్లాడుతూ తాటిపూడి గ్రామంలో శ్రీరామ అవధూత శ్రీ రాజరాజేశ్వరి మాతల మందిరం నిర్మాణం చేపట్టిన నాటి నుంచి కార్తీక మాసంలో ఏకధాటిగా 34 సంవత్సరాలుగా హరే రామ సంకీర్తన మహెూత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కార్తీక మాసంలో ఏకనామ హరే రామ నామ సంకీర్తన చేయటం వలన ఈ ప్రాంత ప్రజలకు భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు హరే రామ సంకీర్తన నామ నామ జపాన్ని అర్పించేందుకు పలు జిల్లాల నుండి వందలాది మంది భక్తులు విచ్చేసి హరే రామ సంకీర్తన నామ స్వరాన్ని ఆలపించారని తెలిపారు ప్రతిరోజు శ్రీరామ అవధూత శ్రీ రాజరాజేశ్వరి మాతల మందిర ప్రాంగణంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈనెల 17వ తేదీన కార్తీక బహుళ త్రయోదశి రోజున శ్రీరామ హెూమం జరుగుతుందని తెలిపారు పూజా కార్యక్రమాన్ని ఆగమ వాస్తు జ్యోతిష్య ప్రతిష్టాచార్యులు సింహ తలాట సువర్ణ దాసోజు పరిపూర్ణ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు మందిర నిర్మాణ అభివృద్ధికి భక్తులు బెల్లంకొండ బాబురావు వెంగళరావు దివంగతులైన స్వర్గీయ బండి అనంతరామయ్య బండి రాఘవరావు లు దాతలు సహాయ సహకారాలు అందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో గోవిందమాంబ మందిర అర్చకులు భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జన్మదిన సందర్భంగా పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వి యం బంజరు గ్రామ పరిధిలో ఆర్కే ఫంక్షన్ హాల్ నందు భారీ కేక్ ను కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చీకటి చిన్న నరసింహారావు, రాజబోయిన కోటేశ్వరరావు, చీకటి రామారావు, మోరంపూడి బాబురావు ఆలుగోజు చిన్న నరసింహస్వామి, గూడూరు మాధవరెడ్డి,నవజీవన్, ఆళ్ల నరేంద్ర, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య,ఈడ కమలాకర్, మిట్టపల్లి కిరణ్ కుమార్, కావిటి శ్రీను, దొంతు మాధవరావు, మల్లెల రాజా, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారు..

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం గొల్లగూడెం ఏజీహెచ్ఎస్ లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిది :గా పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బిర్సా ముండా 19వ శతాబ్దపు చివరిలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉల్గులాన్ ఉద్యమానికి నాయకత్వం వహించారని, 1875 నవంబర్ 15న జార?ండ్ రాష్ట్రంలోని ఉలిహతు గ్రామంలో జన్మించి, ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. బిర్సా ముండా ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయకమైన నాయకుడని, ఆయన ధైర్యం, త్యాగం కారణంగా ఆదివాసీలు ఆయనను “బిర్సా భగవాన్”గా ఆరాధిస్తున్నారని చెప్పారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం నవంబర్ 15న ‘జన్జాతీయ గౌరవ్ దివస్’గా ప్రకటించడం గర్వకారణమని వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయలక్ష్మి, ఖమ్మం, వైరా ఏటిడిఓలు, ఏసీఎంఓ., ఎస్సిఆర్పి, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బృందం, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు

**-పాల్గొన్న 22 మండలాల విద్యార్థులు**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
పీఎంశ్రీ జడ్ పి హెచ్ విఎం బంజర్ లో ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 17 బాలుర ఖో–ఖో పోటీలు నిర్వహించారు. పెనుబల్లి మండల తహసీల్దార్ శ్రీనివాస యాదవ్ మండల విద్యా అధికారి సత్యనా రాయణ ఈ పోటీలను ప్రారం భించారు. ఈ పోటీలలో 22 మండలాలకు చెందిన 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వారి వారి స్థాయిలో ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీల్లో మొదటి బహుమతి మధిరమండలం, ద్వితీయ బహుమతి తిరుమలయపాలెం మండలం, తృతీయ బహుమతి ఖమ్మం సౌత్, నాల్గవ స్థానంలో బోనకల్లు మండల విద్యార్థలు విజయం సాధించారు. ఈ సందర్బంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనపర్చి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ యాసా రామారావు, జాయింట్ సెక్రెటరీ చిన్ని, ఖో–ఖో ఆసోషియేషన్ సెక్రటరీ వీరరాఘవయ్య, మండలంలో వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వి. యం. బంజర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు డా. కిరణ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

# నూతన డీఈఓను కలిసిన ప్రైవేట్ పాఠశాల యాజమానులు..




కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా విద్యాధికారి చైతన్య జైన్ ను ప్రైవేట్ పాఠశాల యజమానులు ఆమెను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్కూలుకు సంబంధించిన పలు సమస్యలు పై ఆమెతో చర్చించారు. డీఈఓ ను కలిసిన వారిలో ప్రైవేట్ స్కూల్లో అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం కాంతారావు స్టేట్ కార్యదర్శి రమణ స్టేట్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఏదన్నా ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొనతం ఉమా శంకర్ ప్రవీణ్ ప్రసన్న మతిన్ భాస్కర్ శ్రీకాంత్ కార్తీక్ తదితరులు ఉన్నారు

# ఘనంగా తుమ్మల పుట్టినరోజు వేడుకలు



వేంసూరు సూర్య మేజర్ న్యూస్

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చుతూ వేడుకలు జరుపుకున్నారు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెల్ది జగన్ మోహన్ రావు మహమ్మద్ ఫైజుద్దీన్ పుచ్చకాయల స్వామిరెడ్డి కాసర చంద్రశేఖర్ రెడ్డి గొర్ల సంజీవరెడ్డి బొమ్మనమైన వెంకటేశ్వరరావు పల్లెవాడ నరసింహారావు ఎర్ర సత్యం మేడ వెంకటేశ్వరరావు ఒగ్గు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉత్పన్న ఏకాదశి రోజున బాబా మందిరంలో అన్నాభిషేకం

## దీపారాధన తీర్థ ప్రసాద వినియోగం

వైరా సూర్య ఆర్ సిః



వైరా సాయిబాబా మందిరంలో శనివారం ఉదయం ఏడు గంటలకు ఉత్పన్న ఏకాదశి పురస్కరించుకొని కార్తీకమాసం 25 రోజున శ్రీ బ్రహ్మసూతాత్మక భవాని శంకరా స్వామి వారికి అన్నాభిషేకం మందిర ఆచార్యులు ఆశిష్ పాండే భక్తులచే స్వయంగా అన్నాభిషేకం నిర్వహించారు ఏకాదశి రోజు అభిజిత్ ముహూర్తం కలయిక ఉండటం ఈ శనివారం రావడం విశేషమని ఈరోజున విష్ణును పూజించాలని శనివారం రావడం వలన శని దేవుడికి నువ్వులు నూనెతో దీపారాధన చేయాలని పాండే తెలిపారు హిందూ పంచాంగం ప్రకారం ప్రతి ఏడాది కూడా 24 ఏకాదశి లో ఉంటాయని ప్రతినెల శుక్ల పక్షంలో ఒకటి మరొకటి కృష్ణపక్షంలో మొత్తం 12 నెలల్లో 24 ఏకాదశి వస్తాయని అయితే కార్తీకమాసం కృష్ణపక్షంలో వచ్చే ఏకాదశి ఉత్పన్న ఏకాదశి అంటారని తెలిపారు. శనివారం నాడు విష్ణుమూర్తిని లక్ష్మీదేవిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని దక్షిణావర్తి శంఖంతో అభిషేకం చేసి తులసీ దళాలు తీయటి ఆహార పదార్థాలు సమర్పిస్తే మంచిదని తెలిపారు ఏకాదశి నాడు నీరు తాగకుండా ఉపవాసం ఉంటే విష్ణుమూర్తి అనుగ్రహాన్ని పొందవచ్చునని ఏకాదశి నాడు ఉపవాసం ఉంటే పాపాలు తొలిగిపోతాయని కోరికలు నెరవేరుతాయి అని తెలిపారు. అనంతరం ఆచార్యులు భక్తులకు అక్షంతలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో మందిర సభ్యులు మహిళా భక్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కళ్యాణం కమనీయం

- భూలోక స్వర్గంలా వైదేహి వంశీల పరిణయం
- నెల రాజును ఇల రాణిని కలిపిన పరిణయ వేడుక
- వేదమంత్రం అగ్ని సాక్ష్యం. భూలోక స్వర్గంలా జరిగిన కళ్యాణం





వైరా సూర్య ఆర్సీః-

వైరా లయన్స్ క్లబ్ చార్టర్ సభ్యులు మిట్టపల్లి వెంకటరమణ మధులత దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి వైదేహి పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా వైరాలోని శబరి గార్డెన్స్ లో జరిగింది. స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ విశ్వాస నామ సంవత్సర కార్తీక మాస బహుళఏకాదశి శనివారం ఉదయం గం 11 29 నిమిషాలకు ఉత్తర నక్షత్ర యుక్త మకర లగ్న పుష్కరాంశ సుముహూర్తమున హైదరాబాదు నగర వాస్తవ్యులు శ్రీ మానాల రామకృష్ణారావు ( లేటు) శ్రీమతి పద్మావతి దంపతుల కనిష్ట పుత్రుడు చిరంజీవి వంశీ తో వివాహం అత్యంత వైభవంగా బంధుమిత్రుల శ్రేయోభిలాషుల స్నేహితుల మధ్య జరిగింది. తరలి వచ్చిన బంధువులు స్నేహితులతో రంగురంగుల పట్టు వస్త్రాలు అలంకరించుకున్న యువతీ యువకులు బంధువుల సంబరాలతో సందడిగా మారింది. తన ప్రాణాలే నీవని ధర్మేచగా తన మనసంతా నీదని అరద్దేచగా" తన వలపుంతా నీకు అని కామేచగా అవధులు లేని ప్రేమకై మోక్షేచగా మూడు ముళ్ళతో ఏడడుగులతో వందలాదిమంది "అతిరథ మహారధులు కన్నార్పకుండా కళ్యాణ్ తంతును వీక్షిస్తున్న వేళ అగ్నిసాక్షిగా దంపతులు ఇరువురు ఒకటైన క్షణాలు" మరిచిపోలేని అనుభూతిగా కలిగించాయి. ప్రముఖుల ఆశీస్సులతో హర్షద్వనాల నడుమ పెళ్లి పుస్తకంలో మరిచిపోలేని సంతకం చేసిన నవ దంపతులు మరో జన్మకు తొలి స్వాగతం పలికారు శ్రీరస్తు శుభమస్తు అంటూ శ్రీకారం చుట్టుకున్న వారి వివాహ వేడుక ఇలవైకుంఠలా కనివిని ఎరగని రీతిలో జరిగింది. పసుపు కుంకాల పంచభూతములు కొలువైన మండపాన బ్రహ్మముడి వేసి జత కలిసిన క్షణాలు అనర్వచనీయమని చెప్పక తప్పదు వేద పండితుల పెద్దలు నిశ్చయించిన కళ్యాణ ఘడియలు చూడముచ్చటగా కళ్యాణం జరిగింది

**తరలి వచ్చిన అతిరథ మహారధులు బంధువులు**

శబరి గార్డెన్ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన మిట్టపల్లి వెంకటరమణ మధులత ఏకైక కుమార్తె వైదేహి వైరా శ్రీ కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు స్వయాన మేనల్లుడైన చిరంజీవి వంశీ వివాహ కార్యక్రమానికి అనేక మంది ప్రముఖుల హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రధానంగా టీపిసిసి కార్యదర్శి కట్ల రంగారావుపులిపాటి ప్రసాద్ వైష్ణవి మేనేజింగ్ డైరెక్టర్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ కట్టా కృష్ణార్జునరావు లయన్స్ క్లబ్అధ్యక్షులు వై బుచ్చి రామారావు కోశాధికారి గద్దె నీరజ ఉండ్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు మణి కుమారి డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పద్మావతి మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల మిట్టపల్లి నాగి కృష్ణవేణి మిట్టపల్లి నాగేశ్వరరావు అనురాధ మాదినేని దుర్గాప్రసాద్ సునీత రంగా సత్యనారాయణ వాసవి మిట్టపల్లి నరసింహారావు సుధ మిట్టపల్లి నాగేశ్వరరావు అరుణ మిట్టపల్లి విజయ్ సౌమ్య గజ్జల కృష్ణమూర్తి మణి మిట్టపల్లి శివ నాగభూషణం సత్యవాణి రాయపూడి వెంకటేష్ రజిని నూకల ప్రసాద్ రావు అన్నపూర్ణ నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ రాయపూడి నారాయణరావు ఉష దంపతులు పెనుగొండ ఉపేందర్ రావ్ ముళ్ళపాటి సీతారాములు తదితరులు మిట్టపల్లి వారి బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మానాల వారి కుటుంబ సభ్యులు నూతనవధూవరులను ఆశీర్వదించారు.

# ప్రియదర్శిని కళాశాలలో కొత్త విద్యార్థుల కోసం హర్షభరిత స్వాగతం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:






ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో శనివారం నాడు మొదటి సంవత్సరం కొత్తగా చేరిన విద్యార్థులను ఆహ్వానిస్తూ కళాశాల నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.కొత్త విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, కళాశాల వాతావరణానికి పరిచయం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు దీపప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఇంజినీరింగ్ అనేది కేవలం ఒక కోర్సు మాత్రమే కాదు, భవిష్యత్తును నిర్మించే శక్తివంతమైన మార్గమని, మీరు ఎంచుకున్న ఈ ప్రయాణం క్రమశిక్షణ, పట్టుదల, సృజనాత్మకత మరియు జ్ఞానంపై ఆధారపడినది. ప్రియదర్శిని కళాశాల లో మీకు ఉత్తమమైన విద్యా వాతావరణం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాలు, మరియు వ్యక్తిత్వ వికాసానికి కావలసిన అన్ని వనరులు అందుబాటులో ఉంటాయని, అలాగే విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించి, వాటిని సాధించేందుకు ప్రతి రోజూ కష్టపడి పనిచేయాలని, అందుబాటులో ఉన్న ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ, మీరు ఎంచుకున్న బీటెక్ లేదా ఇతర కోర్సులు, ఒక సవాలు, ఒక అవకాశాలతో నిండిన ప్రయాణమని, మీరు ఇప్పుడు ప్రారంభించే ఈ ప్రయాణంలో, మీరు మీ స్వప్నాలను సాధించడానికి, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అనేక అవకాశాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, ప్రస్తుత కాలంలో టెక్నాలజీ రంగం విస్తృతంగా మారుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మషీన్ లెర్నింగ్, ఐటీ, ఇంజనీరింగ్ డెవలప్మెంట్స్ వంటి విభాగాలు భవిష్యత్తులో అత్యంత ప్రాధాన్యత పొందుతున్నాయని,ఈ అవకాశాలను గుర్తించి, మీరు వాటిలో నైపుణ్యాలను సాధించడం ద్వారా, ఒక గొప్ప కెరీర్ ను నిర్మించుకోవచ్చని , విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని, కాలేజ్ లోని ఫ్యాకల్టీ, సౌకర్యాలు, లాబ్స్, ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం పెంపొందించు ోవాలని, ప్రతి ప్రయత్నం, ప్రతి సవాలు, ప్రతి అవకాశాన్ని స్వీకరిస్తూ, మీరు మీ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ ఫ్రెషర్స్ డే కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, మీరు కొత్త అకడమిక్ జీవితాన్ని ప్రారంభించే మొదటి అడుగని , మనం ప్రస్తుతం ఒక వికాసం, పరిశోధన మరియు సాంకేతికతతో నిండిన యుగంలో ఉన్నాము. ఈ కళాశాలలో మీకు అందించే లెక్చర్స్, లాబ్స్, ప్రాజెక్టులు మరియు సపోర్ట్ సిస్టమ్స్ ద్వారా, మీరు సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించి, మీ కెరీర్‌ను సుస్థిరం చేసుకోవాలని, మీరు ప్రతిదీ పరిశీలనతో, పట్టుదలతో, జ్ఞానపూర్వకంగా చేసుకుంటూ, మీ స్వప్నాలను సాకారం చేసుకోవడానికి ప్రయత్నించాలని, కళాశాలలో అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా, మీరు వ్యక్తిత్వం, నైపుణ్యాలు, మరియు లీడర్‌షిప్ లక్షణాలను అభివృద్ధి చేసుకోగలుగుతారని తెలిపారు.సీనియర్స్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలు, నృత్యాలు వేదికను మరింత ఉత్సాహభరితంగా మార్చాయి.

కొత్త విద్యార్థులు ఒకరితో ఒకరు పరిచయం అయ్యేలా ఇంటరాక్షన్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన హ్యుమానిటీస్ – సైన్సెస్ విభాగాధిపతి శ్రీమతి అనిత, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శ్రీ ఇంజమ్ నరసింహరావు, సిఎస్ఎం – ఏఐడీ విభాగాధిపతి శ్రీ మద్దినేని వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి శ్రీ దాసరి రమేష్, బీసీఏ విభాగాధిపతి హరికృష్ణ, కల్చరల్ ఇన్చార్జ్ ఆర్ ఎన్ ప్రసాద్, అధ్యాపకులు,మరియు మొదటి మరియు రెండో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి...

## -సంఘం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్...

## -పోస్టర్ ఆవిష్కరించిన ఆహ్వాన సంఘం అధ్యక్షులు గుర్రం కాంతారావు...



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల "మా" కాంప్లెక్స్ హాల్ లో ఈనెల 20 వ తేదీన జరగనున్న ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అన్నారు.మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని నాయుడుపేట వద్ద గల బీబీఎం స్కూల్లో మహాసభ పోస్టర్ ను ఆహ్వాన సంఘం అధ్యక్షులు గుర్రం కాంతారావు శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడు తూ...విద్యారంగ సమస్యలపై గత 55 ఏళ్లుగా అలుపెరగకుండా పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఎస్ఎఫ్ఐ మహాసభలు ఖమ్మం రూరల్ మండలంలో మొట్టమొదటిసారి జరపడం అభినందించదగ్గ విషయం అన్నారు.ఎస్ఎఫ్ఐ సంఘంలో పనిచేసిన వారు ఆయా రంగాల్లో జీవితంలో ఉన్నత స్థితికి వెళ్లారని,సమాజ అభ్యున్నతికి పాటుపడుతున్నారని అటువంటి క్రమశిక్షణ గల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు అన్నివిధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు శీలం ఉమేష్,గాదె వరుణ్ కుమార్,మండల నాయకులు నవదీప్,ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలం పచ్చని పంటలతో సస్యశ్యామలం అవ్వాలి.....

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

## -పంటలకు బుగ్గవాగుతో సాగునీరు

## -ఇతర పంటల కంటే రైతులకు పామాయిల్ పంటతో ఆదాయం ఎక్కువ

## -రఘునాథపాలెం మండలం మంచుకొండ లో రైతుబజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇతర పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని, ఆయిల్ పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.శనివారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. మంచుకొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతుబజార్ కూరగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. రైతుబజార్ లో మహిళా రైతులతో మంత్రి ముచ్చటిస్తూ తాజా ఆకుకూరలు, వివిధ రకాల కూరగాయలను నాణ్యమైనవి అమ్ముకోవాలని, మీరు పండించిన వాటిని నేరుగా సరసమైన ధరకే విక్రయించాలని, కొనేవారికి, మీకు నష్టం రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మళ్లీ మంత్రిగా అవకాశం కల్పించిన ప్రజలకు మంచి పనులు చేయడమే తన బాధ్యత అని అన్నారు. ఉమ్మడి జిల్లాలలో అన్ని మండలాల్లో పంటలకు సాగునీరు అవకాశాలు కల్పించానని, ఇక రఘునాథపాలెం మండలం కు రాబోయే రోజులో 100 కోట్ల నిధులు తెచ్చి ప్రజల సహకారంతో పంటలతో పచ్చబడే మండలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గోదావరి నీళ్లు సీతారామ ద్వారా, బుగ్గవాగు తో రైతుల పంటలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. అయిల్ పామ్ పంట సాగుతో రైతులకు తక్కువ పెట్టుబడి, దీర్ఘకాలం లాభాలు ఉంటాయని అన్నారు. మొక్కలు డ్రిప్ సబ్సిడి సాయం నుండి పంట ఎక్కువ లాభంతో కొనేవరకు నేను భరోసా ఉంటానని తెలిపారు. పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల వెల్లడించారు .ఇతర పంటల కంటే పామాయిల్ కు ఆదాయం ఎక్కువని ఆకాలవర్షాలు, రాళ్ళవానలు, ఎలకలు, చీడపీడల వల్ల ఇబ్బందులు రావని, కోతులు, అడవి పందుల భయం ఉండదని, మందులు, సాగు ఖర్చు తక్కువని తెలిపారు. 3 సంవత్సరాల క్రితం పంట వేసిన రైతులకు నేడు పంట దిగుబడి ప్రారంభమైందని, దీనిని పరిశీలించి ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట వైపు దృష్టి సారించాలని అన్నారు. మంత్రి అంతకుముందు మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన అసుపత్రి సందర్శకుల విశ్రాంతి మందిరంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీ రాజ్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విశ్రాంతి తాసిల్దార్ కు సంతాప సభ నిర్వహించిన కలెక్టరేట్ సిబ్బంది





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించి, పదవి విరమణ పొందిన తర్వాత కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి స్వచ్ఛందంగా సహకరిస్తూ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆదిరాజు సీతారామారావు మృతి తీరని లోటని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో నిర్వహించిన ఆదిరాజు సీతారామారావు సంతాపసభలో రెవెన్యూ ఉద్యోగులతో కలిసి అదనపు కలెక్టర్ పాల్గొని వారి సేవలను కొనియాడారు. అధికారులకు, ఉద్యోగులకు సహకరిస్తూ అందరి మన్ననలు పొందారని, వారి సేవలు మరవలేనివని, మంచి మనిషిని, అనుభవజ్ఞుడైన వ్యక్తిని కోల్పోవడం బాధతో పాటు, తీర్చలేని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శరీరక శ్రమపై దృష్టి సారించి ఆహార నియమాలు పాటిస్తే మధుమేహాన్ని నియంత్రించొచ్చు

## -డాక్టర్ చందనమధుమేహం పై కామేపల్లిలో ర్యాలీ వైద్య శిబిరం



**కామేపల్లి సూర్యమేజర్ న్యూస్**
శరీరిక శ్రమ దృష్టి సారించి ఆహార నియమాలు పాటిస్తే మధుమేహ వ్యాధిని నియంత్రించొచ్చని మండల వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరు చందన పిలుపునిచ్చారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శనివారం కామేపల్లి లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యశాలలో వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ మధుమేహం చాలా సార్లు నిశ్శబ్దంగా ప్రారంభమవుతుందని అందుకే ప్రతి ఒక్కరు బ్లడ్ షుగర్ చెక్ చేయించుకోవాలని సూచించారు. మధుమేహ వ్యాధి వచ్చిన వారు భయపడాల్సిన పనిలేదని దానిని నియంత్రణలో ఉంచుకోవచ్చని అన్నారు.ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శరీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి వల్ల ఈ వ్యాధి రావడానికి ఆస్కారం ఉంటుందని వెల్లడించారు. అనంతరం వైద్యశాలలో ఏర్పాటుచేసిన క్యాంపులో 145 మందికి డయాబెటిక్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో కె వెంకటేశ్వర్లు, హెచ్ ఎస్ లు రాధాకృష్ణ ,నరేంద్ర నాయక్, స్టాఫ్ నర్స్ పుష్పలత, హెల్త్ అసిస్టెంట్లు తిరుమలయ్య, ఎస్ శ్రీనివాస్, రాంబాబు, మల్లికార్జున్ ,ఎ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లంకసాగర్ పిహెచ్సి ఎస్వి పొట్టెమ్మ మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి లంకసాగర్ పిహెచ్సి లో హెల్త్ సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్న పొట్టెమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆమె కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆమె మృతితో పెనుబల్లి మండల వైద్య సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్వగ్రామం పాత కారాయిగూడెం లో లంకసాగర్ పిహెచ్సి వైద్యులు, సిబ్బంది పొట్టెమ్మ పార్థివదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. విధి నిర్వహణలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విశ్రాంతి తాసిల్దార్ ఆదిరాజు సీతారామరాజు భౌతిక కాయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం జిల్లా ప్రధాన ఆసుపత్రి లోని మార్చురీకి వెళ్ళి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విశ్రాంత తహసీల్దార్ ఆదిరాజు సీతారామారావు భౌతికకాయాన్ని సందర్శించారు. దివంగత విశ్రాంత తహసీల్దార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.




**ఘనంగా బిర్సముండా 150 జయంతి వేడుకలు**

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 16 నవంబర్ 2025



## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన వ్యక్తి

# వల్లభాయ్ పటేల్



- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.
- దిగ్విజయంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభా య్ పటేల్ అని,ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీ సులు,క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని,ఎన్ని భాషలు మాట్లా డిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని మిగతా 8లో

## స్థానిక సమస్యలపై

# పోరాటాలు కొనసాగించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. జే. రమేష్...




**భద్రాచలం ఆర్ సి,**
**సూర్య( మేజర్ న్యూస్ )**

పార్టీ మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన స్థానిక సమస్యలపై ప్రజా పోరాటాలు కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. వై.వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.భద్రాచలం పట్టణంలోని నివాస ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ నిర్వహించిన పాదయాత్ర,సమస్యలపై అధ్యయన యాత్ర ల సందర్భంగా పార్టీ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో స్థానిక సమస్యలు తీవ్రం గా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ పరిష్కరించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గుర్తించిన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ప్రజలను సమీకరించి వివిధ రూపాలలో ఆందోళన మిగతా 8లో




## మాల సామాజిక వర్గంపై

# చిన్న చూపు..

- డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం మాల సామాజిక వర్గాన్ని చిన్నచూపు చూస్తుందని, రేవంత్ రెడ్డి సర్కార్ మాలలకు రిజర్వేషన్లు తీసివేసి మాలల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ డా, ఆర్ఎస్ రత్నాకర్ ఆరోపించారు.శనివారం మాల, మాల అనుబంధ కులాలకు జరుగుతున్న అన్యాయంపై సమావేశం జరిగింది. మిగతా 8లో

## కూనంనేని నేతృత్వంలో


# నిరుద్యోగుల వర వేదిక

### కొత్తగూడెం క్లబ్లో నేడే మెగా జాబ్ మేళా

- తరలివస్తున్న 65కి పైగా కంపెనీలు
- మూడు వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న ఐదు వేల మంది
- హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి సంస్థ సౌజన్యం, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా నేడు జరిగే మెగా జాబ్ మేళా నిరుద్యోగుల వర వేదిక కానుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. జాబ్ మైళాకు రిజిష్టేషన్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూర్ కోడ్ కూడా రూపొందించారు.ఈ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ ఫామ్ ఓపెన్ అవుతుంది. తద్వా రా నిరుద్యోగులు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ సౌకర్యమే కాకుండా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకునేందుకు



కొత్తగూడెం క్లబ్ వద్ద వేర్వేరుగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు.మిగతా 8లో

సూర్య



## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన వ్యక్తి వల్లభాయ్ పటేల్

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడి విడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయ డంలో సర్దార్ పటేల్ కృషి చేశార న్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్య పరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు.ఈ సందర్భంగా మేరా యువభారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కె. భాను చందర్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వ హించబడే ఒక కార్యక్రమని అన్నారు.ఈ కార్యక్రమంలో డి. ఎస్.పి.షేక్ అబ్దుల్ రెహ్మాన్, డి.వై.స్.ఓ పరంధామ రెడ్డి, ఎన్. సి.సి నయీబ్ సుబేదార్ లక్ష్మణ్, జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డా.వే ముల కామేశ్వరరావు, ఇడి కాలేజీ ప్రిన్సిపాల్ పి.పద్మ, మేరా యువ భారత్ ఖమ్మంజిల్లా పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై పోరాటాలు కొనసాగించాలి

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్య దర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతా లక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఎన్ నాగరాజు, జీవన జ్యోతి, సిహెచ్ మాధవరావు, కోరాడ శ్రీనివాసరావు, కనక శ్రీ, సంద్ర భూపేంద్ర, ఎస్ డి ఫిరోజ్, చాట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు

## మాల సామాజిక వర్గంపై చిన్నచూపు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశంలో రత్నాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగిం చారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరిగిన తీరు సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే మాలలను అణగద్రకే ప్రయత్నం చేస్తున్నట్లు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ కు అండగా ఉండి గెలిపిం చుకున్నందుకు తీరని క్షోభ మిగిల్చా రని, ఎస్సీ వర్గీకరణ రద్దు చేసేదాక పోరాటం ఆగదని ఆయన మండిప డ్డారు.మాలలపై ముఖ్యమంత్రి మరోసారి పునరాలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వివోఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాము ఏకగ్రీవ ఎన్నిక

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

జిల్లా కేంద్రంలో వివోఏల ఉద్యోగుల సంఘం సిఐటియు నాలుగో జిల్లా మహాసభలో శుక్ర వారం జరిగిన సమావేశంలో ఆళ్లపల్లి మండల వివోఏ అధ్యక్షుడు దొడ్డి రామును వివోఏల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారని మీడియా మిత్రు లకు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రాజుకుమార్



ఆదేశాల మేరకు ఐకెపి వివోఏలకు కనీస వేతనం రూ 26వేలు ఇచ్చేం తవరకు పోరాటాలను ఉదృతం చేస్తామని మహాసభలో పిలుపుని చ్చారని తెలిపారు.

# కూనంనేని నేతృత్వంలో నిరుద్యోగుల వర వేదిక

(మొదటిపేజీ తరువాయి)

అప్పటికప్పుడు తమ పేర్లను నమోదు చేసుకున్న వారు కూడా జాబ్మేళాలో పాల్గొనేం దుకు వెసులుబాటు కల్పించారు. ఈ జాబ్మేళాకు దిగ్గజ సాఫ్ట్వేర్, మోటార్ రంగ సంస్థలతో పాటు సుమారు 65కి పైగా కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తరలివస్తున్నాయి. ఒక్కొక్క అభ్యర్థి ఐదు కంపెనీల్లో ఇంటర్వ్యూకు హాజర య్యేందుకు ప్రాంగణంలో పాస్ సౌకర్యం కల్పించారు. రిజిష్టేన్ చేసుకున్న ప్రతీ ఒక్కరికీ పాస్ ఇవ్వనున్నారు. ఉద్యోగాలకు ఎంపికైనా వారికి అక్కడక్కడి జాయినింగ్ లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. కొత్తగూడెం లో నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోకులకు వరంగా మారనుంది. సుమారు మూడు వేల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎంఎల్ఏ కూనంనేని సాంబశిరావు నేతృత్వంలో కార్యచరణ రూపొందించారు. ఇప్పటికే జాబ్ మేళా కోసం సుమారు 5 వేల మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకు న్నారు. ఆదివారం నాటికి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాబ్మేళాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై ప్రారంభిస్తారు. జాబ్మేళాపై విస్తృత ప్రచారంలో భాగంగా ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. జాబ్మేళా కోసం కొత్తగూడెం క్లబ్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిం చేందుకు సుమారు 60కి పైగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే వారి కోసం సదుపాయాలు కల్పించారు. హైదరాబాద్ వంటి మహానగరాలకు ఉద్యోగాల వేట కోసం వెళ్లి కంపెనీల చుట్టూ తిరిగి అలిసిపోయే పని లేకుండా కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు నేతృత్వంలో జరిగే ఈ మెగాజాబ్ మేళా ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని పలువురు అభిప్రాయవడుతున్నారు.

## ఘనంగా బిర్సముండా 150 జయంతి వేడుకలు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని కొమరం భీమ్ కార్యాలయంలో ఆదివాసి గిరిజన విప్లవీరుడు స్వాతంత్ర సమరయోధుడు శ్రీ భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు ఆదివాసి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా జిఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ మాట్లాడారు.బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు స్మరించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ దివస్ ప్రకటిం చిందన్నారు.భారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడని కొనియా



డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆదివాసి సీనియర్ నాయకులు సోయం సత్యనారాయణ, సోయం కోటేశ్వరరావు, కోరేం రమేష్, పద్దం నాగరాజు,కొర్స దుర్గారావు,సోయం బాలు,సోయం శ్రీను పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్గా జుజ్జూరి వెంకన్నబాబు

**అశ్వారావుపేట ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

– జిల్లాలో ఖాళీగా ఉన్న మండల, పట్టణ స్థాయి పార్టీ పదవులతో కార్యకలాపాలు నిలక డగా సాగడంలో సమస్యలు ఏర్పడిన నేపథ్యంలో, అధిష్టానం సూచనల మేరకు అన్ని మండలాల్లో బాధ్యులను నియమిస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటించారు. అశ్వారావుపేట మండల పార్టీ అధ్యక్షుడిగా జుజ్జూరి వెంకన్న బాబు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ఆయన ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. రేగా కాంతారావు మాట్లాడుతూ త్వరలోనే జిల్లాలోని మండల, పట్టణ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచ రణ చేపడతామన్నారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించే శాతం అధికంగా ఉన్న నాయకులకే టికెట్లు ఇవ్వబడతాయని,టిక్కెట్ల కోసం అభ్యర్థులు పైరవీలు చేయవద్దని సూచించారు. పోటీ చేయాలనే ఆసక్తి ఉన్నవారు తమ పూర్తి వివరాలు కలిగిన లేఖను నియోజకవర్గ ఇంచార్జిలకు, మండల,పట్టణ అధ్యక్షులకు, జిల్లా పార్టీకి అందజేయాలని రేగా కాంతారావు కోరారు.వెంకన్న బాబు మండలం



లోని నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా పార్టీ ఆకాంక్ష వ్యక్తం చేస్తుందన్నారు.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖ వన్నె తెచ్చే విధంగా అంకితభావంతో పనిచేస్తూ అభివృద్ధి పథంలో నిలుపుతారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాణావత్ బీముడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదాల వెంకన్న కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు చాల్లా పుల్లయ్య, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.






## కరాటే పోటీలలో
# విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

- అభినందించిన డిఎస్పీ రవీందర్ రెడ్డి

**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

నల్గొండ జిల్లాలోని దేవరకొండలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపి యన్ షిప్ లో మణుగూరు విద్యా ర్థులు ప్రతిభ చూపించి పతకాలు సాధిం చారని మణుగూరులోని లేడి సీని యర్ కరాటే మాస్టర్ కాశి మల్ల పద్మ తెలిపారు.బ్లాక్ బెల్ట్ కటా బాలికల విభాగంలో గుగు లోత్ రిషిక బంగారు పతకం, బ్రౌన్ బెల్ట్ బాలుర విభాగంలో నామా విగ్నేష్ బంగారు పతకం బ్లూ బెల్ట్ బాతకల విభాగంలో గుగులోత్ ద్రువిక బంగారు పతకం, వైట్ బెల్ట్ బాతకల విభాగంలో గంగపురి సాత్విక ద్వితీయ పతకం మరియు గ్రేస్ మి షన్ స్కూల్ విద్యార్థులు విశాల్ వర్మ, ఆదిత్యదొర, గౌతమ్, ఇస్సాక్, శ్రీని షాంత్, నాగ విగ్నేష్ విద్యార్థులు బం గారు వెండి మరి యు బ్రాంజ్ మె డల్స్ సాధించారని తెలిపారు. ఉత్త మ ప్రతిభ కనబర్చిన మణు గూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి విద్యార్థులను, మాస్ట ర్ పద్మను అభినందించారు. కరాటే ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం దోహదపడుతుందని ప్రతి ఒక్క అమ్మయి నేర్చుకోవాలన్నారు.

# వైభవంగా మహా శివుడికి అన్నాభిషేకం

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో శనివారం కార్తీక మాస ఏకాదశి ని పురస్కరించుకొని మహాశివుడికి అనాభిషేకాన్ని వైభవంగా జరిపిం చారు.మహా శివుడికి ఎంత ప్రీతిపా త్రమైన అభిషేకం అన్నాభిషేకం, అన్నంతో అభిషేకం చేయడం వలన శివుడు ఎంతో సంతోషపడతాడని భక్తుల ప్రగాఢ నమ్మకం.ఈ అన్నా భిషేకంలో ఆలయ పాలక మండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, మణికంఠ గురు పీఠం వ్యవస్థాప కులు దోసపాటి రాంబాబు, గొళ్ళ పుల్లారావు, పాల్గొని స్వామివారికి విశేష పూజలు చేశారు. ఆలయా నికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- సింగరేణి అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలన

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**



ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం మెగా జాబ్ మేళాను తీర్చిదిద్దుతున్నామని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా కోరారు. స్థానిక కొత్తగూడెం క్లబ్లో ఆదివారం జరిగే మెగా జాబ్ మేళా ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ పిఆడ్పి కె వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేమ్ రాజ్ తదితర అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చేందుకు దాదాపు 65కి పైగా కంపెనీలు తరలివస్తున్నాయని,ఇప్పటికే సమారు 5 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగరేణి యాజమాన్యం సహకారంతో జాబ్మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీస్థాయిలో జరగనున్న ఈజాబ్ మేళాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికే వలువురు రిజిష్టన్ చేసుకున్నారని, పేర్లు నమోదు చేసుకోని వారి కోసం క్లబ్ ఆవరణలో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు.సింగరేణి ఎస్ఓ 2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం పర్సనల్ మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, వంగా వెంకట్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

- శానిటరీ వర్కర్లకు రగ్గుల పంపిణీ

**అశ్వారావుపేట,ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని శానిటరీ కార్మికులకు రగ్గుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 55 మంది శానిటరీ వర్కర్లు, సిబ్బందికి రగ్గులు అందజే శారు.తుమ్మల అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఈ కార్యక్ర మాన్ని చేపట్టారు.పట్టణ పరిశుభ్రత కోసం కష్ట పడుతున్న కార్మికులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు కార్యకర్తలు తెలిపారు. జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకో వడం ఉదాహరణగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొగాళ్లపు చెన్నకేశవరావు, మున్సిపల్ కమిషనర్ బి.నాగ రాజు, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, జల్లిపల్లి దేవరాజు, సత్యవరపు బాలగంగధర్, బాణాలు నారాయణ, నార్లపాటి రాజశేఖర్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రాష్ట్ర మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**



భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు భద్రాచల పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు.ఈ నేపథ్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు ఒకరికి ఒకరు తినిపిం చుకున్నారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో మంత్రి తుమ్మల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పరిమి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా బంధు వు అని మరెన్నో ఇటువంటి జన్మదిన వేడుకలు ఆయన జరుపుకోవాలని కోరుకున్నారు. పరిమి శ్రీనివాస్ రావు 72వ, సంవత్సరం రావడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయురారోగ్య ములతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ 72 కొబ్బరికాయలు కొట్టి ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలనీ కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ కె రసూల్ , యశోద. రాంబాబు, దేశప్ప, బత్తుల సాంబయ్య ,శీలం రామ్మోహన్ రెడ్డి, సుబ్బారావు, మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ శ్వేత, జయమ్మ పద్మ ప్రియా, తుమ్మల రాణి, బోడా మణి,చిక్కం గౌరీ, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగా కార్యాచరణ

–ప్రధాని మోదీ పాలనను దేశం స్వాగతిస్తోంది
–బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని పడమటి నర్సాపురం గ్రామంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు భూక్యా రమేష్ ఆధ్వర్యంలో మండల నాయకులు సమావేశం జరిగింది.ఈ సమా వేశంలో రాష్ట్ర బిజెపి కోశాధికారి దేవకి వాసుదేవరావు పాల్గొని మాట్లాడుతూ యావత్ భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ సూపరిపాల నను స్వాగతిస్తోందని, బిజెపి పార్టీ మోడీకి లభిస్తున్న ఆదరణతోనే వివిధ రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందన్నారు. బీహార్ ఎన్నికలల్లో ఎన్డిఏ కూటమి అభ్యర్థులు అధిక స్థానాల్లో గెలిచారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొం దిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని, అందుకు పార్టీ నాయకులు ,కార్యకర్తలు అహర్నిశలు పార్టీ కోసం పనిచేసి భారతీయ జనతా పార్టీని గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని, నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేయాలని వాసుదేవరావు సూచించారు. వాసుదేవరావు ను మండల అధ్యక్షులు రమేష్ శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దరావత్ బాల కిషన్, ప్రధాన కార్యదర్శి రామారావు, యువ మోర్చా అధ్యక్షుడు రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ చరణ్, కార్యదర్శి బాబూలాల్ తది తరులు పాల్గొన్నారు.



# ఘనంగా జనజాతీయ గౌరవ దివస్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)
ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని "జనజాతీయ గౌరవ దివస్"ని ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జె మాధవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో గిరిజనుల పట్టుదల, త్యాగస్ఫూర్తి, వీరత్వాన్ని స్మరించుకుంటూ గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు వినమ్ర నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ జె మాధవి ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగ్వాన్ బిర్సా ముండా తన ఆదివాసి జాతి కోసం చేసినటువంటి త్యాగాలను గుర్తు చేశారు. అదేవిధంగా, రాంజీద్ మజీ, సిధో–కాన్హో, అల్లూరి సీతారామ రాజు వంటి గిరిజన వీరుల పోరాట గాథలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలను నెలకొల్పే నిమిత్తం వ్యాసరచన, ప్రసంగ పోటీలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీదేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం గిరిజనులకు ఇచ్చిన ప్రత్యేక హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడానికి విద్య ముఖ్యమని, గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి భాగస్వాములుగా మారాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ టి అరుణకుమారి, డాక్టర్ శెట్టి స్వరూపారాణి, పొట్లపు శ్రీనివాసరావు, పారెల్లి శ్రీనివాస్, డాక్టర్ నియాజ్, బాబ్జి, విమల దీపిక కరీమా హారిక రమేష్ రాజకుమార్ తేజస్విని బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్‌ను అభినందించిన కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సుమారు 25వేల భారీ మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ యూసఫ్ గూడ లోని నవీన్ యాదవ్ స్వగృహంలో ఆయనను కొత్వాల తో పాటు పలువురు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు శాలువ బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,వై వెంకటేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## కనీస వేతనం ఇచ్చేంతవరకు పోరాటాలను ఉధృతం చేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్
- తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)
ఐకెపి వివో ఏ లకు పని భారం పెంచి పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా కేవలం రూ 5000 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, కనీస వేతనం ఇచ్చే అంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఐకెపి వివోఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా నాలుగో పాల్వంచలో జరిగిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి వివో ఏ లకు పని భారం పెరిగిందని సంబంధంలేని అనేక పనులు చేయిస్తున్నారని ఆన్లైన్ సంబంధించిన పరికరాలు ఇవ్వకుండా ఆన్లైన్ పనులు చేయిస్తున్నారన్నారు. ఇచ్చే జీవితం తక్కువ పని భారం ఎక్కువైందని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివో ఏలకు కనీస వేతన రూ 26వేలు ఇవ్వాలని అర్హులైన వివో ఏ లను సీసీలుగా గుర్తించాలని ట్యాబులు నెట్ సౌకర్యం కల్పించాలని వివో ఏలకు సంబంధం లేని పనులు చేయించరాదని ఈఎస్ఐపిఎఫ్ రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు

-నూతన కమిటీ ఎన్నిక

ఈ మహాసభలో తెలంగాణ ఐకెపి వివో ఏ నూతన కమిటీని ఎన్నిక చేశారు. అధ్యక్షురాలుగా జిలకర పద్మ, జిల్లాకేంద్రం కార్యదర్శిగా కృష్ణవేణి, దుమ్ముగూడెం కోశాధికారిగా చంద్ర, భద్రాచలం లీలా ఉపాధ్యక్షులుగా, నాగరాజు, దుమ్ముగూడెం రాము, ఆళ్లపల్లి రోజా, పాల్వంచ సహాయ కార్యదర్శులుగా రేష్మ, లక్ష్మీదేవి పెల్లి చంద్రకళ, టేకులపల్లి, వెంకట లక్ష్మి, సుల్తానా, ఇల్లందు చంద్రకళ, టేకులపల్లి ధనలక్ష్మి, దమ్మ పేట అనురాధ, చర్ల 23 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య రమాదేవి నాగేంద్రమ్మ వెంకట లక్ష్మి చంద్రకళ నాగేశ్వరరావు కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి : సిఐటియు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)
వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ డిమాండ్ చేశారు. శనివారం టేకులపల్లిలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన 4వమండల మహాసభలో ఆయన మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులు,స్కీమ్ వర్కర్ల ను కట్టు బానిసలుగా వాడుకుంటూ, వెట్టి చాకిరీ చేయిస్తున్నాయని, కనీస వేతనాలు ఇవ్వడం లేదని, కార్పొరేట్ శక్తులకు ,ప్రభుత్వాలు ఊడిగం చేయిస్తున్నాయని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం మెడలు వంచి, కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ సాధన కోసం నడుం బిగించి, కలిసి కట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. స్కీమ్ వర్కర్లకు ,అంగన్ వా డీ, మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆశా వర్కర్లు, హాస్టల్ డైలీ వేజ్ ,ఔట్ సోర్సింగ్ వర్కర్లు, వీ ఓ ఏ లు, గ్రామ పంచాయతీ కార్మికుల కు సరైన వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెల్ఫర్ బోర్డు ను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదన్నారు.అనంతరం నూతన కమిటీ ని 23 మందితో ఎన్నుకున్నారు.కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4లేబర్ కోడ్లు రద్దుచేయాలని కార్మికులు తీర్మానించారు. అనంతరం మండల కన్వీనర్ గా కుంజ హైమావతి ,కో కన్వీనర్ గా ఈసం రాణి లు ఎన్నుకున్నారు. ఈ మహాసభలో కుంజ జయ, హలావత్ అనిత, టీ సుజాత, టీ భారతి, చింత చిట్టెమ్మ, భూక్యా మంగి తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందులో సీ- 2 క్వార్టర్లు కూల్చివేతకు నిర్ణయం

- ప్రత్యామ్నాయంగా ఉద్యోగులకు వేరే క్వార్టర్ ల కేటాయింపు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)
దాదాపు 40 ఏళ్ల క్రితం సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక జెకె కాలనీ లో నిర్మించిన సి – 2 క్వార్టర్లను కూల్చివేయడానికి యజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు జి ఎం కృష్ణయ్య ఆదేశాలమేరకు అందులో నివసిస్తున్న కార్మికులకు కాలనీలోని ఇతర క్వార్ట ర్ లను కేటాయించి ఆ స్థలాన్ని నూతనంగా ఏర్పాటు చేయబోతున్న ఓ సి అవసరాల కోసం వినియోగించుకున్నట్లు యజమానియం తెలిపింది. అయితే ఈ క్రమంలో అర్హులైన ఉద్యోగుల నుండి దరఖాస్తు స్వీకరించి పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు జరుగుతుందని ఎస్ ఓ టు జి ఎం డి. రామస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ జి. వీరన్న పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు




- బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీడీఓ అజయ్

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)
జూలూరుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివాసీ నాయకుడు, స్వాతంత్ర సమర యోధుడు బిర్స ముండా 150 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీఓ పురేటి అజయ్ ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ బిర్సా ముండా ఆంగ్లేయుల దోపిడీదారులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసారని పేర్కొన్నారు. ఆదివాసీ తెగల అభ్యున్నతికి బిర్సా ముండా కృషి చేసారని తెలిపారు. ఆయన జయంతిని కేంద్ర ప్రభుత్వం జన జాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించి జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తుల సిరామ్, కార్యాలయ సిబ్బంది మురళి, పార్వతి, సొంద, వెంకటరమణ పాల్గొన్నారు.

సూర్య





# నేడు జాబ్ మేళా

- కె ఎల్ ఆర్ ఫార్మసీ కళాశాలలో పోస్టర్లను ఆవిష్కరణ

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం క్లబ్ లో నిరుద్యోగ యువత కోసం ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కూనంనేని సాంబశివరావు సారధ్యంలో, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారి సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహించనున్నారు.ఈ మేరకు శనివారం జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కె ఎల్ ఆర్ ఫార్మసీ కళాశాలలో జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆవాస్ యాప్ ఆన్లైన్ ప్రక్రియ పరిశీలించిన ఎంపీఓ

- శానిటేషన్ పనులు,నర్సరీల పరిశీలన
- సెక్రటరీలు విధులలో అలసత్వం వహించొద్దు

**మణుగూరు ఆర్ సి / పినపాక,సూర్య(మేజర్ న్యూస్)**
పేదలు, ఆర్థికంగా బలహీన వర్గాలకు గృహాలను అందించడం లక్ష్యంగా పీఎం ఆవాస్ యాప్ లో ఆన్లైన్ చేస్తున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలిపారు.శనివారం ఆయన పినపాక మండలపరిధిలోని చేగర్శల,దుగినేపల్లి, జానంపేట, పాండురంగాపురం గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సెక్రెటరీతో కలిసి పర్యటించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పీఎం ఆవాస్ యాప్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా, అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం దుగినేపల్లి, జానంపేట జిపిలలోని నర్సరీలను పరిశీలించారు.రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్నిజానంపేటలో పరిశీలించారు. చెగర్శల గ్రామంలో డంపింగ్ యార్డ్ పరిశీలించారు.సెక్రటరీలు తమ విధులలో అలసత్వం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు ఖాజా హుస్సేన్, ఆదినారాయణ, సాంబశివరావు, అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానంతో జనగణనను సమర్ధంగా నిర్వహిస్తున్నాం

-తహశీల్దార్ గోపాలకృష్ణ

**మణుగూరు ఆర్ సి / పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**
సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీటెస్ట్(ముందస్తు పరిశీలన సర్వే) జనగణనను సమర్ధంగా నిర్వహిస్తున్నామని పినపాక తహశీల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. శనివారం నుండి ప్రారంభమైన సర్వేను ఆయన పినపాక మండలం ఈ బయ్యారం, పినపాక, తోగ్గుడెం గ్రామాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనగణన కోసం ముందస్తు సర్వే నిర్వహించేందుకు దేశ వ్యాప్తంగా నాలుగు చార్జెస్ మండలాలను ఎంపిక చేయగా,ఇందులో పినపాక మండలం ఒకటన్నారు. ముందస్తు సర్వే పూర్తిగా డిజిటలైజేషన్ ద్వారా జరుగుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ లేఅవుట్, హెచ్ఎల్వో యాప్ ద్వారా చేస్తున్నట్టు తెలిపారు. ఈ సర్వే కోసం శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఈ నెల 15నుంచి 30 వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి జియో ట్యాగింగ్ చేస్తున్నారని తెలిపారు. జియో ట్యాగింగ్ చేసిన ఇంట్లోని వసతుల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు.సర్వే నిర్వహణలో వచ్చే సందేశాలు, సాంకేతిక సమస్యలు పరిష్కరించేందుకు టెక్నికల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. సర్వేలో తలెత్తిన సమస్యలను టెక్నికల్ అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ డిప్యూటీ డైరెక్టర్ డి సుబ్బరాజు , స్టాటిస్టికల్ ఆఫీసర్ సిహెచ్ సతీష్, హిమవర్ష, హరిత, ఏ వినయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

# డిఎస్పి రవీందర్ రెడ్డి

**ఆళ్లపల్లి, సూర్య మేజర్ న్యూస్)**
విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుంటూ సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన తన కార్యాలయంలో ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన విద్యార్థిని తాళ్లపల్లి గౌతమ్ గ్రేస్ మిషన్ స్కూల్ నుండి నల్గొండలో తమ కరాటే ప్రతిభను చూపించిన విద్యార్థులకు నేషనల్ కరాటే సర్టిఫికెట్ ను విద్యార్థికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కనైన చదువుతోపాటు స్పోర్ట్స్ ఇతర రంగాల్లో ముందు ఉండాలని తెలిపారు. మణుగూరు నుండి కరాటి పోటీలకు విద్యార్థులు తయారు కావడం హర్షించ తగిన విషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ పద్మ,పిఈటి వెంకటేశ్వర్లు, వార్డెన్ సురేష్ , గ్రీష్మిషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ స్వామివారి వ్రతం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) లో కార్తీకమాసం సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణలతో సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రత కార్యక్రమం శనివారం నిర్వహించారు. అనంతరం సుమారు 2000 మంది పై చిలుకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షులు ఊకె భద్రయ్య, ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీలత, కోశాధికారి పిట్ట లక్ష్మీరెడ్డి, ఆరుట్ల లక్ష్మణాచార్యులు, మిట్టపల్లి నర్సింహారావు, మైనేని మోహన్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, బండి నారాయణ, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బండి రాంజీ అంబేద్కర్, ఉప కోశాధికారి ధనుకోటి వెంకటేష్, ఉపాధ్యక్షులు చనుమోలు శ్రీనివాసరావు, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి బళ్ళమూడి విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు గడ్డం వెంకటసుబ్బయ్య, గడ్డం వెంకటనారాయణ, పర్సిక కిరణ్ కుమార్, కోండ్రు శివాజీ, భక్త సమాజ మండలి కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, అనేక మంది భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# వర్చువల్‌గా ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రారంభం

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం వర్చువల్ గా ప్రారంభించారు. మండలంలోని ముత్తాపురం గ్రామంలో రూ.36 కోట్లతో నిర్మించగా జెన్ జాతీయ గౌరవ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చుగల్ గా ప్రారంభించారు.కాగా ఏకలవ్య ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ప్రిన్సిపల్ నితిన్ ఆధ్వర్యంలో పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేశారు.అనంతరం మోడీ ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాల నందు గుణాత్మక విద్య తో పాటు, పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ఈ నూతన పాఠశాలలో అన్ని అధు నూతన ల్యాబ్లు, లైబ్రరీ, డైనింగ్ హాల్. కిచ్చెన్ రూం, తరగతి గదులతో పాటు అన్ని రకాల మౌలిక సౌకర్యాల ఏర్పాటు జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల సామర్థ్యం పరీక్షిస్తూ క్రీడలలో ప్రోత్సహిస్తూ ప్రత్యేక శిక్షణ ఇస్తూ అంతర్జాతీయ క్రీడలకు విద్యార్థులను సన్నద్ధం చేయటానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రణాళిక బద్దంగా విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా ఈ పాఠశాలలో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీ పురం ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, అన్నపురెడ్డిపల్లి వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, గుండాల వైస్ ప్రిన్సిపల్ ముఖేష్, మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, వైద్యాధికారులు మనీష్ రెడ్డి, సుదీప్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించిన
# యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని గుండెపుడి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని ఇంటి నిర్మాణ పనులను జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్ పరిశీలించారు.శనివారం బానోతు బోడి అనే లబ్ధిదారు ఇంటి స్లాబ్ పనులను కంచర్ల హరీష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.కంచర్ల హరీష్ మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు బెస్మెంట్ బెడ్,స్లాబ్ లెవల్ ఇంటి గోడలు,స్లాబ్,ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి రూ 5లక్షలు దశల వారిగా కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.సొంత ఇంటి నిర్మాణం కొరకు ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్దిని నిరూపించారని కంచర్ల హరీష్ పేర్కొన్నారు.తమ గ్రామ ప్రజలకు ఇండ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్



నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరమైందని,అర్హులైన వారందరికీ ఇండ్లు వస్తాయని హరీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండపల్లి చిట్టిబాబు,బాదావత్ బద్రి,వీరభద్రం,బానోతు శీను,తావు తదితరులు పాల్గొన్నారు.





# బిర్సా ముండా ఆదివాసీ హక్కులకోసం గర్జించిన సింహం

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్):**

బిర్సా ముండా ఆదివాసి హక్కుల కోసం గర్జించిన సింహం అని. అణచివేతకు లొంగొద్దు, సంస్కృతిని కాపాడు, హక్కుల కోసం గళం విప్పు ఐక్యతే శక్తి అని గిరిజనుల కోసం చిన్నతనంలోనే ఆంగ్లేయులకు వణుకు పుట్టించిన బిర్షముండా అని, తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో రాష్ట్రస్థాయి జెన్ జాతీయ గౌరవ దివస్ 150వ, జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ముందు గా జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం, ఆయన మంత్రి మాట్లాడారు.బిర్సా ముండా జన్మదిన వేడుకలు నేడు దేశవ్యాప్తంగా గిరిజన గౌరవ దినోత్సవంగా జరుపుకుంటు న్నామని, బిర్ష ముండా గిరిజన తెగకు చెందిన సాధారణ కుటుంబంలో జన్మించిన బిర్సా, చిన్న వయసులోనే అసాధారణ నాయకత్వ లక్షణాలు చూపించాడన్నారు."బిర్సాయిజ్' అనే కొత్త సంస్కృతి–భక్తి–సామాజిక ఉద్యమాన్ని స్థాపించి గిరిపోరాట సంఘాలన్నింటిని ఏకం చేశారని అన్నారు.బిర్ష ముండా నాయకత్వంలో బ్రిటిష్ వలస పాలనను కుదిపేసిన "ఉలుగులాన్" మహా గర్జన ఇది కేవలం తిరుగుబాటు కాదని, భూమి హక్కులు, సంస్కృతి, స్వేచ్ఛ, గిరిజన గౌరవాన్ని కాపాడేందుకు సాగిన పవిత్ర విప్లవమని, అరణ్యాల భౌగోళిక పరిజ్ఞానాన్ని



ఆయుధముల ఉపయోగించాడని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు బిర్ష ముండ పేరు నేడు భారతదేశానికే కాదు ప్రపంచ స్వదేశీ ఉద్యమాలకు ధైర్యం ఇచ్చే చిహ్నంగా నిలిచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జన జాతీయ గౌరవ దివస్ గా ప్రకటించడం ఆయన చరిత్ర పోరాటానికి ఇచ్చిన అత్యున్నత గౌరవమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన ఆదివాసి దళిత దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు బిక్షం ఉండ స్ఫూర్తిని ఆధారంగా తీసుకొని భూమి హక్కులు విద్య ఉపాధి గిరిజనులకు ప్రత్యేక రక్షణ ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంటుందని అన్నారు. గిరిజన సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో గర్వించదగ్గ పురోగతి సాధించిందని, రాష్ట్రంలో 2145 గిరిజన విద్యా సంస్థలు, 1.5 లక్షల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 95.66%, 275 పాఠశాలల్లో 100% రిజల్ట్ సాధించడం జరిగిందని అన్నారు. కొండరెడ్ల గ్రామాలలో నివసిస్తున్న పి వి టి జి గిరిజనులకు పీఎం జన్మన్ క్రింద పెద్ద ఎత్తున ఆధార్, బ్యాంక్ అకౌంట్లను, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నామని అన్నారు. దూర ప్రాంతాలకు అవసరమైన ఆరోగ్య నెట్వర్క్ సదుపాయాలు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొస్తున్నామని అన్నారు. అనంతరం నీట్, జేఈఈ లో ఉత్తమ ఫలితాలు సాధించి వేరువేరు చోట్ల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు లాప్టాప్ లు అందించారు. విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సంస్కృత కార్యక్రమాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టి సి ఆర్ టి ఐ డైరెక్టర్ సమజ్వాల, అసిస్టెంట్ డైరెక్టర్ పివి పద్మ, జిఎం శంకర్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరవ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జాబ్ మేళా వాయిదా

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**

సింగరేణి కాలరీస్ పి వి కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఈ నెల 19 వతేదీన జరగవలసిన మెగా జాబ్ మేళా కార్యక్రమము అనివార్య కారణముల వలన వాయిదా వేయడం జరిగినదని డి.జి.యం (పర్సనల్) మరియు అధికార ప్రతినిధి ఎస్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి మెగా జాబ్



మేళా నిర్వహించు తేదీని త్వరలో తెలియపరుస్తామన్నారు.

## ఎంఈఓ ఉమా శంకర్ పై దాడి
# హేయమైన చర్య

- తెలంగాణ ఎమ్మార్పీఎస్

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం విద్యాశాఖ అధికారి అయిన సీనియర్ ఉపాధ్యాయులు ఉమాశంకర్ పై స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయుడు దాడి చేసి, గాయపరచడం చాలా బాధాకరమని మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు తాళ్ల శివ మాదిగ అన్నారు.తోటి సహచర ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి ఉమాశంకర్ పై దాడి హేయమైన చర్యలు తెలంగాణ ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.గతంలో కూడా తోటి మహిళా ఉపాధ్యాయులపై దాడి చేయడంతో పాటు, విద్యార్థుల పట్ల అనుచిత ప్రవర్తన కలిగినట్లు ఆరోపణలు ఉన్నయని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన, ఉపాధ్యాయులు ఇలా తోటి ఉపాధ్యాయుల



పైనే దాడులు చేసి గాయపరచడం చాలా దారుణమైన చర్య అని అన్నారు. ఎంఈఓ పై దాడి చేసిన సదరు ఉపాధ్యాయుడు పై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇల్లందు పోలీసు శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE AGENT TO GOVERNMENT ::
BHADRADRI KOTHAGUDEM

E.P.No. 68 OF 2024 IN O.S.No. 299 OF 2010

BETWEEN:
S.Devadas (died) through L.Rs. AND D.Hrs./Plaintiffs

T.Srinivas and two others ..J.Drs./ Defendants

To
1. Tirunagari Srinivas, S/o. Late Venkateswara Rao, Age: 45 years,Occ: Private Employee,
2. Tirunagari Andalamma, W/o.Late Venkateswara Rao, Age: 65 years Occ: Home Maker,
3. Tirunagari Venkatakrishna Rao, S/o. Late Venkateswara Rao, Age: 42 years, Occ: Auto Driver

All are R/o. H.No.8-1-83, Gattalgudem, Palvancha Town and Mandal, Bhadradri Kothagudem .District.

Please take notices that the above E.P.filed by the D.Hrs./ plaintiffs to attach and sale the E.P. Schedule property for realization of decretal amount. All of your are hereby directed to appear before the above said Hon'ble Court on 19-12-2025 at 3.30 P.M. in person or through an Advocate . In default all of you would be set exparte and the above case will be adjudicated by the Hon'ble Court, in your absence.

By order of the Hon'bl Court

ARIKALA RAVI KUMAR
PITTALA RAMA RAO
ADVOCATES,
KOTHAGUDEM

సూర్య
www.suryaa.com
ఆదివారం 16 నవంబర్ 2025

# రైతుకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

## -మాధారంలో మొక్కజన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 15)మండలంలోని రైతుకు అన్ని విధాల సహకరిస్తూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం కారేపల్లి మండలం మాధారంలో మొక్కజన్న కొనుగోలు కేంద్రాన్ని సోసైటీ పాలకవర్గం ప్రారంభించింది. ఈసందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ మొక్కజన్న కొనుగోలు కేంద్రం ద్వారా రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. మొక్కజన్న పంట అధికంగా పండిస్తున్న మాధారం ప్రాంతంలో కొనుగోలు కేంద్రం కావాలని సోసైటీ పాలకవర్గం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ దృష్టి తెచ్చి ఎమ్మెల్యే సహకారంతో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి మండలంలో విశ్వనాధపల్లి, మాధారం, ఎర్రబోడు, సింగరేణి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సైతం ఐకేపీ, సోసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరి ధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, కొత్తూరి రామారావు, కార్యదర్శి బల్లు హనుమంతరావు, ఏఈవో చంద్రకళ, మాజీ ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, రైతు ప్రతినిధులు బానోత్ రాంమూర్తి , కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి అప్పారావు, రైతు నాయకులు బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, రైతులు భాగం వెంకటప్పారావు, భాగం నాగేశ్వరరావు, కాసాని లక్ష్మినారాయణ, పాపినేని నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, రఘు, మంకిన్ని చిన్న సైదయ్య, పిల్లలమర్రి వీరన్న, జాటోత్ వీరన్న, కుర్ర శ్రీను, గుర్రం నర్సింహరావు, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అప్పలనరసింహాపురంలో నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

## -వేసిన ప్రతీ మొక్క ను కాపాడాల్సిందే

## -ఎంపీడీవో.యం.యర్రయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వేసిన ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య సూచించారు.మండలం లోని అప్పలనరసింహాపురం లోని నర్సరీ ని శనివారం పరిశీలించారు.సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం ను నేరవేర్చేందుకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సూచించారు.స్థానిక బ్లాక్ ప్లాంటేషన్ లో నాటిన 6 వేల మొక్కలను సంరక్షించాలని అన్నారు. ప్రతీ మొక్క కు పెన్సింగ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రహదారు వెంట నాటిన మొక్కల పెంపకం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతీ పల్లె పచ్చటి వాతావరణంతో కళకళలాడేలా మొక్కలు నాటాలన్నారు.నాటిన ప్రతీ మొక్క కు లెక్క చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్రీహిం,ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ పగిడికత్తుల గోపి,క్షేత్ర సహాయకులు మెరుగు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చెక్ అందజేత

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్ 15)కారేపల్లి మండలం పోలంపల్లి నాగయ్యగుంపుకు చెందిన పొడుగు శేషగిరి కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన రూ.2లక్షల చెక్‌ను తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ తోటకూరి రాము శనివారం అందజేశారు. మృతుడు పొడుగు శేషగిరి టీజీబీలో రూ.436 తో పీఎంజేజేబీవై పాలసీ తీసుకోవటంతో అతని కుటుంబానికి భీమా సొమ్ము రూ.2లక్షలు చెల్లించారు. ఈసందర్బంగా మేనేజర్ రాము మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు తప్పని సరిగా ప్రమాద భీమా, సాధారణ భీమా చేయించుకోవాలని సూచించారు. పంట రుణాలు తీసుకున్న రైతులు తప్పని సరిగా పంట రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రెన్యూవల్ చేసుకోవటం ద్వారా ప్రభుత్వం నుండి 3శాతం వడ్డీ రాయితీ లభిస్తుందన్నారు.

# మాజీ సర్పంచ్ బోడకు నివాళ్లు అర్పించిన నేతలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్15) సింగరేణి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బోడా మోహన్ కఅష్ణ సంస్మర కార్యక్రమం శనివారం కారేపల్లిలో జరిగింది. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరారు, మాచర్ల గోపాల్ లు హాజరైనారు. బోడ మోహన్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సింగరేణి గ్రామపంచాయతీకి ఉపసర్పంచ్, సర్పంచ్ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, కరకపల్లి రాయమల్లు. కాంగ్రెస్ నాయకులు బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు వాంకుడోత్ జగన్, డొంకెన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామ స్వామి దేవస్థానంలో సామూహిక లక్ష్మినారాయణ పూజ

## -కార్తీక మాస సహస్రదీపాలంకరణ వేడుక

**వైరా సూర్య ఆర్ సి.,ః**



వైరా లోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక బహుళ ద్వాదశి గోవత్స ద్వాదశిఈరోజు ఆదివారం సాయంత్రం గం"6:30 ని"లకు సామూహిక శ్రీ లక్ష్మీ నారాయణ పూజ, అమరనాథహిమలింగ అర్చన%ఎ% మంచు శివలింగ అభిషేకం మరియు సహస్ర దీపాలంకరణ 1001 దీపాలు అత్యంత వైభవంగా జరుపబడునని ఆలయ అర్చకులు సతీష్ కుమార్ చార్యులు తెలిపారు . మరియు విశేషముగా ఐశ్వర్య, జ్ఞాన సిద్ధిప్రదకోటి దీపము మరియు ఇష్ట మోక్షసిద్ధి ప్రద శత సహస్ర లక్ష దీపం భక్తులు స్వహస్తాలతో జరిపే మహెూభాగ్యము ఏర్పాటు చేయనైనది.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన జరిపి తీర్ధ ప్రసాదము స్వీకరించి కార్తీక దామోదర్ని కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు

# సాయి మందిరంలో లక్ష్మీ గణపతి హెూమం

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**





కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా మండల పరిధి లోని ముద్దునూరు గ్రామంలో వేంచేసివున్న సాయిబాబా మందిరంలో శనివారం పురోహితుల వేదమంత్రాల నడుమ లక్ష్మీ గణపతి హెూమం, సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. కుర్నవల్లి గ్రామానికి చెందిన పురోహితుడు సిద్ధి చంద్రశేఖర్, ముద్దునూరు గ్రామానికి చెందిన అనుమోలు పాండురంగారావు, హనుమాయమ్మ మనవరాలు అయిన సాయి సుష్మ చేతుల మీదుగా జరిగింది.ఉదయం 6 గంటల నుంచి స్వామివారి మేలుకొలుపు సేవ,దీపోత్సవం,పాల కావిడి,ఆవాహనం,నవగ్రహ పూజ,రుద్రాభిషేకం,లక్ష్మీ గణపతి హెూమం,సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేదమంత్రోచ్చారణలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకుడు సిద్ది చంద్రశేఖర్ మాట్లాడుతూ లక్ష్మీ గణపతి హెూమం అత్యంత శక్తి వంతమైన పూజలలో ఒకటని,ఈ హెూమం నిర్వహించిన జనులకు వారు చేసే పనులలో విఘ్నాలు తొలిగిపోవడమే కాకుండా,ధన సమృద్ధి, ఆర్థిక స్థిరత్వం పొందుతారని ఆయన తెలిపారు.అంతే కాకుండా శాంతి మరియు కుటుంబ శ్రేయస్సు ప్రసాదించబడుతుందని అన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అనుమోలు రామారావు,అనుమోలు పుల్లయ్య దంపతులు,శీలం లింగారెడ్డి దంపతులు,ఏపూరి బ్రహ్మం దంపతులు,అయిలూరి పెద్దకృష్ణారెడ్డి,మరికొంత మంది భక్తులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసంతో ఆరోగ్యం

**-ఖమ్మం సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు**

**-విహార యాత్రకు వెళ్లిన తలసేమియా చిన్నారులు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ప్రతి వ్యక్తి మానసిక ఉల్లాసంతో జీవిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని సీటీసీ అడిషనల్ డీసీపీ ఇ. విజయ్‌బాబు అన్నారు. శనివారం సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల బీచ్ విహారయాత్రకు తీసుకెళ్లారు. బీచ్ వద్ద చిన్నారులకు సదుపాయాలు కల్పించిన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల ఆరోగ్యంతోపాటు వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు సంకల్ప చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. చిన్నారులకు తమ లోపాన్ని గుర్తు చేయకుండా నిత్యం సరదాగా సాధారణ వ్యక్తుల్లా గడిపేలా తల్లిదండ్రులు వ్యవహరించాలని సూచించారు. చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలతోపాటు వారి అవసరాలను గుర్తించి తీరుస్తున్న సంకల్పకు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని కోరారు. చిన్నారులతో ఒకరోజు సరదాగా గడపడం మానసిక తృప్తిని ఇచ్చిందని, వీరి కోసం తన వంతుగా సంకల్పతో కలిసి మరిన్ని కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులను విహార యాత్రలకు తీసుకెళ్తుంటామని అన్నారు. చిన్నారులు బీచ్ లో సరదాగా గడపడం తమకు చాలా తృప్తినిస్తుందని, వారిని సంతోషంగా ఉంచడం తమ సంస్థ లక్ష్యమని అన్నారు. బీచ్ వద్ద చిన్నారులకోసం సౌకర్యాలు కల్పించిన అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు పి.పావని, బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్యవైశ్య కార్తీక వనభోజనాలు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని ఆర్యవైశ్యుల మండలాధ్యక్షుడు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేడు ఆదివారం కార్తీక వనభోజనాలు చేపట్టనున్నట్లు ఆర్యవైశ్య మండల కమిటీ సభ్యులు తెలిపారు. పోచారం వెళ్ళే రోడ్డులో శాస్త్రి మామిడి తోటలో కార్తీక వనభోజనాలు చేపడుతున్నామని, మండలానికి చెందిన మహిళలు కుటుంబ సమేతంగా పాల్గొనాలని ఆర్యవైశ్య మండలాధ్యక్షుడు వేముల శ్రీనివాస్ తెలిపారు. వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య మండల కమిటీ సభ్యులు తెలిపారు.

# గాంధీ విగ్రహానికి సంఘీభావం





**సూర్య ప్రతినిధి, ఖమ్మం**
గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ స్వర్ణోత్సవాళ్ల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచంలోనే గాంధీజీ ఎత్తైన విగ్రహం ఏర్పాటు లో చేస్తున్నకార్యక్రమానికి సంఘీభావంగా ఒక్క అడుగు గాంధీ విగ్రహాలను రాష్ట్రమంతటా సేకరించి హైదరాబాద్ నగరంలో లక్ష విగ్రహాల ప్రదర్శన చేసి ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలకు అలాగే విద్యాసంస్థలలో, లైబ్రరీలకు, పోలీస్ స్టేషన్లో పబ్లిక్ స్థలంలో వారి వారి కార్యాలయంలో టేబుల్ పైన విగ్రహం పెట్టుకునే విధంగా కార్యక్రమం చేస్తున్న తరుణంలో గాంధీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఆఖంక్షాతో మొదటి ప్రోగ్రామ్ గా ఖమ్మం నగరం లో భక్త రామదాస్ కాలక్షేత్రం హాల్లో 1200 విగ్రహాలు అలాగే 150 చరకాలతో శనివారం ప్రదర్శన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ స్టూడెంట్స్ గాంధీ స్ఫూర్తికి అనుబంధంగా ఆటలు, పాటలు దేశభక్తి నృత్యాలు చేయడం జరిగింది, అలాగే వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించడం జరిగింది తదుపరి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అలాగే ఉత్తమ ప్రతిభ వారికి షీల్డ్స్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురామ్ రెడ్డి అలాగే తుమ్మల యుగందర్, కమీషనర్ ఆఫ్ పోలీస్ గారు అలాగే ఎంపీ మాట్లాడుతూ స్టూడెంట్స్ కి గాంధీ సిద్ధాంతలను గుర్తు చేస్తూ పిల్లలు ఆ బాటలో నడవాలని కోరారు అలాగే డాక్టర్ ప్రకృతి వైద్యులు రాంచంద్ర గాంధీ ఆశ్రమాల గురుంచి చెప్పారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు విజయాబాయ్ సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమానికి గాంధీగ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి , కన్వీనర్ గాంధారి ప్రభాకర్ గారు, వైస్ ప్రెసిడెంట్ నీరుడు దయాకర్ రెడ్డి, స్టేట్ ఆర్గనైజషన్ సెక్రటరీ మెరుగు మధు,సుభాష్ చంద్ర బోస్ గూడూరు మదన్ మోహన్ పాల్గొని సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమాని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కాలసాని సంజయ్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవలిక , సంతోష్ రెడ్డి, హేమంత్,ఖలీల్, శ్రీకాంత్, రాజ్ కుమార్,, సతీష్ ఎడమడ్ల సంతోష్, శ్రావణి రెడ్డి, బొమ్మ అమర్, క్రాంతి, కాలసాని వర్షా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# పసుమర్తి ఆధ్వర్యంలో తుమ్మల జన్మదిన వేడుకలు

**-జన్మదినం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం**

**- ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా**



**కల్లూరు నవంబర్ 15 (సూర్య న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి టీటీడీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం పురస్కరించుకొని పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో తిరువూరు శంకర నేత్ర వైద్యాలయం వారిచే ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు .ఉచిత కంటి వైద్య శిబిరానికి మండల వ్యాప్తంగా సుమారు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 75 మందికి కళ్ళజోళ్ళు 25 మందికి ఆపరేషన్ చేయాలని వివరించి 150 మందికి పైగా నేత్ర చికిత్స చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట మాట్లాడుతూ తుమ్మల జన్మదిన సందర్భంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన చంద్రబాబుని అభినందించారు జిల్లా అభివృద్ధిలో తుమ్మల పేరు శాశ్వతంగా మిగిలిపోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ ,ఏనుగు సత్యంబాబు, కొండపల్లి శ్రీమన్నారాయణ ,అన్నం రాజు, పసుమర్తి మోహన్రావు, తోట కూర శేషగిరిరావు, నోటి కృష్ణా ండ్డి, పెదబోయిన శ్రీనివాసరావు, బైర్ల కాంతారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, మర్సకట్ల బాల శౌరి, మచ్చ వెంకటేశ్వరరావు, బొప్పన శ్రీనాథ్,తురాబలి ,మేకల రవికుమార్, వేము దినకర్ ,కంటిపూడి జయరాజ్, కుంచాల గురవయ్య,కిషోర్ దత్,ఉబ్బన రాంబాబు, ఏనుముల రాము రుక్మిణి, బుక్య ప్రసాద్,కొత్తపల్లి వీరేంద్ర, జంగం నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న డి ఏ,పి ఆర్ సి లను వెంటనే ప్రకటించాలి ..ఎస్కే రంజాన్




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల డిఏలు పిఆర్సిలను వెంటనే ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే రంజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం 12వ మహాసభను తనికెళ్ళ సమీపంలో గల జయవుద్దీన్ ప్రాగణం లో ఈటీఎఫ్ మండలాధ్యక్షులు చిలుకూరి వీరస్వామి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఎస్కే రంజాన్, కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఎక్కువ, పర్యవేక్షణ లోపం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని పాఠశాలలో మౌలిక వసతులు కొరతలతో పాఠశాలలో మోతబడి పరిస్థితులు ఉన్నాయని వాటిని కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు టెట్ పాస్ అయితేనే పదోన్నతులు కల్పించే జీవో ఇచ్చినందున దానిని సమక్షంచాలని కోర్టు ఇచ్చిన ఆ తీర్పును ఆలోచించి రివ్యూ పిటిషన్ దాఖలు చేసినామని వారు వివరించారు. టెట్ మార్కుల నిబంధనను సవరించాలని 317 జీవో బాధితులందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు వై రవికుమార్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు వారికి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. అర్ధాంతంగా ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు టి ఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి నుండి 6 లక్షల రూపాయలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30వ తారీఖున కల్లూరు లో నిర్వహించే టీఎస్ యుటీఎఫ్ జిల్లామహాసభ కు అధిక సంఖ్యలో పాల్గొని ఆ సభను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రానికి ముందుగా జాతీయ జెండాను అదేవిధంగా టీఎస్ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి వందేమాతరం ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి విజయలక్ష్మి, నాగేశ్వరరావు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ శ్రీనివాస్ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో నీలం లక్ష్మీనారాయణ, తిరుమల ప్రసాదు ,తిరుమలయ్య, రమణ, యాస కోటేశ్వరరావు, మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జితేష్ సాహిల్, జ్యోతి, రత్న సుశీల తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకలో పాల్గొన్న వైరా బిఆర్ఎస్ నేత లకావత్ గిరిబాబు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)

మండలంలోని భోజ్యతండా గ్రామ పంచాయతీ రాజారావుపేట గ్రామానికి చెందిన నూతి నరసింహా రావు అరుణ దంపతుల కుమార్తె వివాహ ప్రధానం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ వేడుకకు వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు ముఖ్యఅతిథిగా హాజ రైయ్యారు. కార్య క్రమం ంలో పాల్గొన్న గిరిబాబు నూతన వధువు స్వాతి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మడి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి ప్రకాశ్,సుజాతనగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లావు డ్యా సత్యనారాయణ, నూతి రామ కృష్ణ, పొత్తిన్ని బాబు, బుడుగు రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 19న ఎంపీడీఓ లకు వినతిపత్రాలు

**-బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చిన రేగా కాంతారావు**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)

జిల్లా వ్యాప్తంగా రహదారులు దెబ్బతిని అధ్వాన స్థితికి చేరుకున్న నేపథ్యంలో..అనేక ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో ఈ నెల 19న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీఓలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రాలు అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు.మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తమ



ప్రాంతాల్లో కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారీగా వెళ్లి గుంతలమయంగా మారిన రోడ్ల పరిస్థితిని వివరిస్తూ..వినతిపత్రాలు సమర్పించాలని కోరారు.



## నూతన వాడెవరులను ఆశీర్వదించిన సాబీర్ పాషా, నయీమ్ ఖురేషి

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)

కూలి లైన్ మస్జీద్ ఇబదూర్ రెహ్మాన్ జావిద్ సాటే కుమార్తె వివాహ వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మైనార్టీ నాయకులు డా.నయీమ్ ఖురేషి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, అబ్దుల్లాహ్, సీనియర్ జర్నలిస్ట్ ఎంఏ వహాబ్, మైనార్టీ నాయకులు ఆబిద్ హుస్సేన్, జమాల్, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)

ప్రతి ఒక్కరు బిర్సా ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని మణుగూరు ఆదివాసి జేఏసీ అధ్యక్షులు సోడే రవికుమార్ దొర తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ఐ టి డి ఏ)లో సంబంధిత పెసా చట్టం కో-ఆర్డినేటర్ కొమరం అనిల్ కుమార్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకల సందర్భంగా దేశ పౌరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆదివాసి హక్కుల కొరకు, భారత దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటీష్ వారిపై అతి తక్కువ కాలంలో వీరోచిత పోరాటం చేసి అతి చిన్న వయస్సులోనే ప్రజల చేత " భగవాన్" అనిపించుకుని, అరెస్ట్ కాబడిన తర్వాత జైలులో విషపూరిత ఆహారాన్ని అందించగా తిని అసువులు బాసారని..దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన ఎందరో ఆదివాసీ యోధుల చరిత్ర గురించి గత ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా, నేడు కేంద్ర ప్రభుత్వం ఆదివాసి యోధుల చరిత్రను గుర్తించి



ప్రత్యేక కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వనీయం అని తెలిపారు. అదే విధముగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ కార్యక్రమాలపై ఆదివాసీల వీరుల పోరాట త్యాగలపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో పూనెం రమేష్, జోగ సురేందర్, కోడి నాగరాజు, పూనెం నాగరాజు, మండారి కృష్ణ, ఉద్యోగ సంఘ నాయకులు సింగ రవిబాబు, ఏటిఏ నుంచి జై బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీర్సా ముండా 150 జయంతి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)

జిల్లా కేంద్రంలోని మేదరబస్తీలో తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి బానిస మోహన్ రావు అధ్యక్షతన ఘనంగా బీర్సా ముండా 150 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నసప కోటేశ్వరరావు పాల్గొని భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి పూల మలలు వేసి నివాళిలు అర్పించి ఘనంగా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ బ్రిటీష్ వారు చేస్తున్న అన్యమాత ప్రచారానికి వ్యతిరేకంగా,క్రిస్టియన్ మతం లోకి వెళ్లకుండా వారిని కట్టడి చేస్తూ ప్రచారాన్ని అడ్డుకున్నారు.ఆదివాసీలను చైతన్యం చేసి భూమి కోసం, నీళ్ల కోసం, అడవి కోసం తన పోరాటాన్ని కొనసాగించారనికొని యాడారు, ఆదివాసీలు బీర్స ముండా పోరాటాన్ని ఆదర్శనంగా తీసుకొని ఉద్యమాలు చేయాలనీ తెలియజేశారు. ఈ కార్యారామంలో తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వట్టం కార్తీక్, కోరేం కృష్ణ, ఏ ఎస్ పి జిల్లా ఉపాధ్య క్షులు బట్టు కనకరాజు, జిల్లా నాయకులు చీమల సత్యనారాయణ, కుర్సం, లక్ష్మి నర్సు తదితర్లు పాల్గొన్నారు.

# దేశభక్తి పెంపొందించే దిశగా సంస్కర్తలు ముందుకు రావాలి

- శ్రీ సరస్వతీ శిశు మందిర్ విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవ రావు
- లక్ష రూపాయలు అభివృద్ధిపనులకు ప్రకటించిన విద్యా సంస్కర్త
- మానవ విజ్ఞానానికి విశ్వరూపమే చదువు

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)

విజ్ఞానానికి విశ్వరూపమే చదువు,అందుకొరకు విద్యా సంస్కర్త లు బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి దోహద పడాలని శ్రీసరస్వతీ శిశుమందిరాల విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవ రావు విద్యా సంస్కర్త లైన ప్రబంధ కారిని కమిటీ సమితి సంచాలకుల సూచించారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ను విభాగ్ అధ్యక్షులు కార్యవర్గం శనివారం సందర్శించింది. విభాగ్ అధ్యక్షులు శ్రీమాన్ దేవకి వాసుదేవ రావు శిశు మందిర్ అభివృద్ధిపై దిశా నిర్దేశం చేశారు పాఠశాల అభివృద్ధి పనుల నిమిత్తం రూ 1లక్షను ఆయన ప్రకటించారు. పాఠశాల ఒక ఇల్లు వంటిదని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల వంటి వారిని ,విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించే విధంగా విలువలతో విద్యను అందించుటలో శ్రీ సరస్వతి విద్యా మందిరాలు నిలయాలై నిలిచాయని ఆయన కొనియాడారు. శిశు తరగతి నుండి పాఠశాల విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించాలని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అలవాడే విధంగా ఆచార్యులు తీర్చిదిద్దాలని ఆయన సూచించారు పాఠశాల ప్రబంధ కారినికమిటి అధ్యక్షులు శంకర్ బాబు కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి కోశాధికారి ఆర్ఎస్ రామానుజం పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న తీరును ఆయన ప్రశంసించారు. విలువతో కూడిన ఆధ్యాత్మిక విద్యను అందించడం శిశు మందిరాలు ముందు వరసలో నిలుస్తున్నాయని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు శ్రీ సరస్వతి శిశు మందిరాల మండల జిల్లా స్థాయిలో ఉన్న విద్యాసంస్కర్తలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యా సంస్కర్తలు పాఠశాల విద్యార్థులకు స్కాలర్షిప్లు ప్రకటించడం పై ఆయన సంతృప్తిని వ్యక్తం



చేశారు. బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యా అభివృద్ధికి విద్యా సంస్కర్తలు ముందుకు రావాలని ఆయన సూచించారు. విభాగ్ ప్రభారి నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు విద్య విషయం సాంస్కృతిక విషయాలపై దిశా నిర్దేశం చేశారు. శిశుమందిర్ ప్రబంధ కారి కమిటీ లో అధ్యక్షులుగా తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో ,అభివృద్ధి పనుల్లో ముందువరుసలో నిలచిన కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి , కోశాధికారి ఆర్ఎస్ రామానుజమ్ ల పట్టుదల ప్రశంసనీయమని అన్నారు. విభాగ్ అధ్యక్షులు గా బాధ్యత తీసుకున్న నాటినుండి శ్రీమాన్ దేవకి వాసుదేవ రావు కృషి ప్రశంసనీయమని ఆయన అభివర్ణించారు అనంతరం ఆచార్యులతో బహుభాష ప్రావీణ్యం పై ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి కరవెల్లి వెంకట శ్రీనివాసరావు, పాఠశాల ప్రబంధ కారిని కమిటీ అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు, కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి, కోశాధికారి ఆర్ఎస్ రామానుజమ్, విభాగ్ సహకార దర్శి పిల్లి రాజేశ్వరరావు, సలహా కమిటీ సంచాలకులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్ ,డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,త్రినాద్ ,బోగ నారాయణ అయిత ప్రకాష్ రావు, శైక్షనిక్ ప్రము ఖ్ కృష్ణమూర్తి, పాఠశాల ఆచార్యులు పాల్గొన్నారు

## ఫుట్పాత్‌ల ఆక్రమణ...

# పాదాచారుల ఇక్కట్లు

- ఫుట్ పాత్ లను క్లియచేయాలి
- డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి
- అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి.
- ఐటీడీఏ పీవో, కలెక్టర్ వెంటనే స్పందించాలి...
- సామాజిక కార్యకర్త. పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్.



**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )**

భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా డ్రైనేజీలు, ఫుట్ పాతుల అక్రమణలు పెరిగాయి.దుకాణాల ఎదురుగా వాహనాలు పార్కు చేయడం వలన పాదాచారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. ట్రాఫిక్ సమస్య కూడా పెరుగుతుంది.వివిధ శాఖల అధికారుల సమన్వయంతో సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉన్న అధికారులు చర్యలు చేపట్టడం లేదు.నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై దుకాణాలు ఏర్పాటు చేయడంతో పా దాచా రులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామ పంచాయతీ,రెవిన్యూ అధికారుల సైతం వారిని కదిలించకపోవడంతో వారి కి, వారే పోటీలు బడి దుకాణాలు, లాడ్జిలు ఫుట్పాత్ లు, డ్రైనేజీలను ఆక్రమించి రోడ్ల మీదకి జరుపుతున్నారు.ప్రజలు నడిచేందుకు వీలుగా నిర్మించిన ఫుట్ పాత్ లను అధికారుల అండతోనే ఆక్రమించి నిర్మాణాలు చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.పాదాచారులు నడిచే విధముగా ఆక్రమించిన ఫుట్ పాత్ల ను తక్షణమే అధికారులు క్లియర్ చేయాలని, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు.భద్రాచలం పట్టణంలో అవినీతి సామ్రాజ్యం పెట్రేగుతూ విచ్చలవిడిగా అధికార యంత్రాంగాన్ని లోపరుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలిబాటను సైతం ఆక్రమించి అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం, దానికి సంబంధిత అధికారులు వంతు పలకడం విడ్డూరంగా ఉందన్నారు.. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు కూడా స్పందించకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిరక్షించాల్సిన అధికారులు ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా తమకున్న రాజకీయ పలుకుబడి, అండదండలతో తాము చెప్పిందే శాసనం అనే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కంచె, చేనును,మేసే విధంగా తయారైందన్నారు. ఆదివాసీ సంఘాలు, ఆర్టిఐ కార్యకర్తలు అధికారులకు వినతి పత్రాలు అందించిన చట్ట ఉల్లంఘన చేస్తూ చోద్యం చూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.ఏజెన్సీ ప్రాంతాలను పర్యవేక్షించి, గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి, ఏజెన్సీ చట్టాలను కాపాడవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సమంజసం కాదని, భద్రాచలంలో జరుగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలా నిర్మిస్తున్న మాకేమి సంబంధం లేదన్నట్లు చోద్యం చూస్తున్న గ్రామపంచాయతీ అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై త్వరలోనే కోర్టులో ఫిర్యాదు చేసి చట్టాలను పరిరక్షించుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు.

# ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -వాకింగ్,యోగా దినచర్యలో భాగం కావాలని విద్యార్థులకు అవగాహన

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

జూలూరుపాడు మార్నింగ్ వాకర్స్,ఆరోగ్య జీవన యాత్ర సభ్యుల ఆధ్వర్యంలో పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాకింగ్,యోగా,ఆహారపు అలవాట్ల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగా మాస్టర్ వేల్పుల బోస్, తిప్పర్తి శివ(ప్లాస్టిక్ శివ),బండ్ల వెంకట్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారం, ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నివారణ పై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు మానసికంగా,శారీరకంగా దృడత్వాన్ని పొందేందుకు వాకింగ్, యోగా వ్యాయామం చేయడం ప్రతి రోజు దినచర్య లో భాగంగా అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు.విద్యార్థిని విద్యార్థులు జింక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఆహారపు అలవాట్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పర్యావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు.విద్యార్థులు పౌష్టికాహారంలో తృణధాన్యాలు నానబెట్టిన విత్తనాలను ఆహారంలో చేర్చుకోవాలని,పిండి పదార్థాలతో పాటు సైతం తీసుకోవాలని తెలిపారు. ఆహారంతో పాటు నిత్యం ఒక గంట వ్యాయామం ఆరోగ్యానికి కేటాయించి వాకింగ్ యోగ ధ్యానం లాంటివి చేయాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని



చెట్లను నరకడం వల్ల పర్యావరణం పాడవుతుందని,అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని పర్యావరణాన్ని కాపాడడం కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్ ప్రస్నార్ధకంగా మారుతుందని,సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని,స్టీల్ ప్లేట్,గ్లాసులను ఉపయోగించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్ యోగ సభ్యులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బుడెన్ పాషా,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఐటీడీఏ నుండి అందిస్తున్న

# సంక్షేమ పథకాలపై ఆరా తీసిన మంత్రి




**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గిరిజన, ఎస్సీ వెల్ఫేర్, గురుకుల, మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తప్పనిసరిగా ఆ పాఠశాలలను సందర్శించి వారి మానసిక స్థితిగతులను గమనించాలని తెలంగాణ రాష్ట్రం షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, సీనియర్ పౌరులు,లింగ మార్పిడి సాధికారత శాఖ మంత్రి అడ్లు రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలపై జిల్లా యూనిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రతి ఇన్స్టిట్యూషన్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రతి పాఠశాలలకు సమస్యలు లేకుండా చూస్తామని, విద్య పరంగా ఎన్ని నిధులైన కేటాయిస్తామని అన్నారు. జెసి, ఆర్డీవో,జిల్లా స్థాయి అధికారి నుండి ప్రతి ఒక్కరూ 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని పాఠశాలలను విజిట్ చేసి పిల్లల ఆరోగ్య స్థితిగతులను వారి సమస్యలను తెలుసుకొని ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెడికల్ క్యాంపులు నిర్వహించేలా చూడాలని అన్నారు. భవిష్యత్తులో ఐటీడీఏలకు రావలసిన అన్ని శాఖల గ్రాంట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని పోయి వచ్చేలా చూస్తామని, ఉపాధ్యాయులపరంగా, గిరిజన గ్రామాల రోడ్ల సమస్యలు, అన్ని పాఠశాలల్లో పక్కాభవనాల సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు విద్యా వైద్యం, స్కిల్ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్, మ్యూజియం అభివృద్ధి, ఉద్దీపకం, ఫారెస్ట్ పోడు భూముల సమస్యలు, గిరిజన గ్రామాలలో ఇంజనీరింగ్ ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నెలకొన్న సమస్యల గురించి ఐటీడీఏ పీవో బి, రాహుల్ మంత్రి దృష్టికి తీసుకొని పోయారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రాం సహాయం రెడ్డి, పినపాక ఇల్లందు అశ్వరావుపేట శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ రెడ్డి, గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టి సి ఆర్ టి ఐ డైరెక్టర్ సమూజ్వాలా, ట్రై కార్ జీఎం శంకర్రావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రజల సంక్షేమం,అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం : అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్

- ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది -భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**భద్రాచలం/చర్ల,సూర్య (మేజర్ న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బక్కచింతలపాడు, కిష్టారంపాడు,వీరాపురం, రాళ్ళపురం, తిమ్మిరిగూడెం, కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరిగూడెంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి నరేందర్,భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించారు. సిఆర్ పిఎఫ్ 141Bn అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్,చర్ల సీఐ రాజు వర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి ఈ ఆరు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 250 కుటుంబాలతో సమావేశమయ్యారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ ఆరు గ్రామాల ప్రజలకు నెస్లే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదివాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.దోమల వలన డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు .ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లే కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

